స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు కీర్తిశేషులు : నెల్లూరు శ్రీరాములు

సమాజం

సంపుటి : 79 సంచిక 29 18-7-2008 శుక్రవారం 16 పేజీలు వెల ప్రతి : రూ. 5/-

గ్లైన్

సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల

ప్రత్యేక వైద్యసేవలు

- పూర్తిగా/పాక్షికంగా కదలుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎక్సపళ్ళు, వంకరపళ్ళు సంబంధ చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ ఆలి

మాక్సిలో ఫేషియల్ సర్జన్

16-1064, పోలీస్ పెరేడ్‌గ్రౌండ్స్ ప్రక్క, దర్గామిట్ట, నెల్లూరు -524 001.
ఫోన్ : 0861 - 2340039



a *** hotel with 5 star comforts

D.R. UTTHAMA HOTEL

Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

ఇప్పుడు ఎన్నికలు వస్తే ఇబ్బంది తప్పదు!

జులై 22తేది ఏమి జరుగుతుంది? ప్రధాని మన్మోహన్ సింగ్ గట్టెక్కుతాడా? పదవి నిలుపుకోగల్గుతాడా? ఒకవేళ విశ్వాస పరీక్షలో బోల్తా పడితే, తదుపరి జరిగేది ఏమిటి? మరొక పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు అవకాశం ఇస్తారా? పార్లమెంటు రద్దు చేసి ఎన్నికలు ప్రకటిస్తారా? ఆ పరిస్థితే వస్తే రాష్ట్రం పరిస్థితి ఏమిటి? ఎన్నికలు పార్లమెంటుకు మాత్రమే పరిమితం అవుతాయా? లేక శాసనసభకూ జరిపి తీరాల్సి వస్తుందా? రాష్ట్ర రాజకీయవాదులను ఈ ప్రశ్నలు వేధిస్తున్నాయి. నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.

ఎన్నికలకు ఎవరూ సిద్ధంగా లేరు. ఎమ్పీలూ అంతే; ఎమ్మెల్యేలు కూడా అంతే. ఎనిమిది నెలల పదవీ కాలాన్ని వృధా చేసుకోవడమన్నది పెద్ద కారణం కాదు. అసలు సమస్య అంతా రాష్ట్రంలో పరిస్థితులు బాగా లేకపోవడం. రాజకీయ వాతావరణం గందరగోళంగా వుంది; కల్లోల భరితంగా వుంది; తాకితే పేలిపోయే మందు పాతరను తలపింప చేస్తున్నది.

మన్మోహన్ సింగ్ ప్రభుత్వానికి ఢోకా లేదని ముఖ్యమంత్రి చాలా ధీమాగా వున్నాడు. ఢిల్లీ నుంచి ఆయన కందుతున్న సమాచారం ఆ రకంగా వుంది. ఈ మధ్యనే ఢిల్లీ వెళ్లి వచ్చిన కెవిపి రామచంద్రరావు కూడా అదే వార్త ఆయన చెవిన వేశాడు. ఖానీ కేసులలో జైళ్లలో మ్రగ్గుతున్న రౌడీ ఎమ్పీలను కూడా బెయిల్ మీద బయటకు తెచ్చి, తన పదవి నిలుపుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు మన్మోహన్‌సింగ్. మరొకవ్రక్క రిలయన్స్ సోదర ద్వయంలో ద్వితీయుడు అనిల్ అంబానీ రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అయినా ఎమ్పీలను కొనడానికి డబ్బు సంచులతో సిద్ధంగా వున్నాడు. శరద్‌పవార్, లల్లూప్రసాద్ యాదవ్ వంటి రాజకీయ దిగ్గజాలు నడుము బిగించి వున్నాయి. ఎమ్పీలను బుట్టలో వేసుకోవడానికి అవసరమైన గజకర్ణ గోకర్ణ విద్యలలో వారు ఘనాపాటీలు. ఇన్ని శక్తుల సమూహం సమైక్య కృషి చేస్తున్నది కాబట్టి, మెజార్టీ గండం గట్టెక్కడం పెద్ద కష్టం కాబోదన్నది కాంగ్రెస్‌వాదుల నమ్మకం.

జమిలీ ఎన్నికలకు ముఖ్యమంత్రి సిద్ధంగా లేడు. శాసనసభ ఎన్నికలను ఫిబ్రవరి వరకు వెనక్కు నెడతానని ముందస్తు ఎన్నికలకు ఒప్పుకోవని సీఎం, ఎమ్మెల్యేలకు ధైర్యం చెబుతున్నాడు.

అయితే ఎక్కడో ఏదో మూల మనసులో గిలి సలత పెడుతున్నది. వామపక్షాలు, మాయావతి, బిజెపిలు ఒకటి కావడం, అనిల్ అంబానీకి ధీటుగా డబ్బు క్రుమ్మరించ గల ముఖేష్ అంబానీ వారి పక్కన వుండడంతో, చివరి నిముషంలో మెలిక పడుతుందేమోనన్న భయం దిగులు పుట్టిస్తున్నది. అదే గనుక జరిగితే ఎన్నికలు ఖాయం. ఆ పరిస్థితి వస్తే, పార్లమెంటుకు మాత్రమే పరిమితం చేస్తానని, శాసనసభను ఫిబ్రవరి వరకు వెనక్కు నెడతానని ముందస్తు ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలోనూ ఒప్పుకునేది లేదని ముఖ్య

తరువ 16వ పేజీలో

మామిడిపూడి రోడ్డులో - మోడల్ టౌన్‌షిప్
మహానగరం కానున్న ముత్తుకూరులో - మహానగరాల తీరులో సౌకర్యాలు



మీ కోసం వెలసిన నవలోకం
ముందున్న మంచి రోజులను మరింత
ముందుకు తెచ్చే..

హార్బర్ సిటీ లో

ఇంటి స్థలం కొనుగోలు చేయండి

రేపటికలను ఈరోజే నిజం చేసుకోండి

వివరములకు

90000 99677
90000 99688
90000 99877

70 ఏళ్లక్రితం ఈ వారం

మళ్లీ రష్యా, జపాను యుద్ధమా?

ఒకవైపు చీనా, జపానుకు యుద్ధం ఎడతెరిపి లేకుండా జరుగుతుంటే – మరోవైపున సోవియట్ రష్యాకు, జపానుకు పరిస్థితులు మారాయి. రష్యాసేనలు మంచు కొండల మీద విహారం చేస్తున్నాయి.

నెల్లూరులో ప్రధాని

ప్రధాని సి.రాజగోపాలాచారి గారు పూరి ప్యాసింజరులో 17వ తేదీ ఉదయం నెల్లూరు చేరిరి. కలెక్టరు బంగళాలో విడిది. స్టోన్‌హౌస్‌పేటలోను, బజారులోను అంగళ్లు మూయబడి

22-7-1938

పేజీలు: 12 వెల: అర్ధణా

ఋణ నివారణ చట్టము పట్ల వ్యతిరేకాభిప్రాయము సూచించబడెను. తొమ్మిది గంటలకు కాంగ్రెస్ భవనమునకు వచ్చి కాంగ్రెసు వర్కరులతో ముచ్చటించిరి. మధ్యాహ్నం 3.30 గంటలకు ఉత్తర బోర్డు ప్రెసిడెంటు, కొంతమంది సభ్యులతో దర్శించిరి. సాయంత్రం 6.30 గంటలకు వెంకటగిరి రాజాగారి కళాశాల మైదానంలో బహిరంగసభ జరిగెను. రాజాజీగారు ఇంగ్లీషులో ఉపన్యసించిరి. వి.రాఘవయ్యగారు తెలుగునకనువదించిరి. "కాంగ్రెసు స్వార్థరహితంగానూ, నిర్మలంగానూ వుండబట్టే ప్రతి సంస్థలోనూ కాంగ్రెస్ వారుండాలని కోరుచున్నారు" అని రాజాజీగారనిరి.

మూడువేల మంది కూలీల సమ్మె

నెల్లూరు తాలూకాలోని తోటపల్లి గూడూరు, పరకవిపూడి, మామిడిపూడి, పైనంపురం, నేలటూరు, సోమరాజుపల్లి, ముదివర్తిపాళెం మొదలైన గ్రామాదులలో సుమారు వారము రోజులనుండి మూడు వేల కూలీలకు పైగా సమ్మె చేయుచున్నారు. వీరి ముఖ్యమైన కోర్కెలు పిచ్చ ముంతలు పోవాలని, పోరంబోకులలో తుంగకట్టి, కంప వగైరాలు తెచ్చుకొనుటకు ఆటంకముండరాదని, గ్రామములలో పండిన ధాన్యం కూలీలు ఇవ్వాలని కోరుచున్నారు.

దేశానికి అరిష్టం

కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు; పదగొట్టడానికి బిజెపి దాని కొత్త చుట్టాలు అనుసరిస్తున్న పోకడ చూస్తుంటే, రాజకీయాల మీదనే అసహ్యం కల్గుతున్నది. మునిసిపాలిటీలలో చవకబారు రాజకీయవాదులను తలపింప చేస్తున్నారు మన జాతీయ నాయకులు. వామపక్షాల మద్దతు ఉపసంహరణతో ప్రభుత్వం మైనార్టీలో పడి పోయింది. చిల్లర మల్లర పార్టీలు ఎన్నిటిని కలుపుకున్నా బలం చాలడం లేదు. ప్రధాని మన్మోహన్‌సింగ్ పదవీ మమకారం లేని రాజకీయ తాత్వికుడని పేరు. అధికారం కోసం వెంపర్లాడడం, అందుకోసం అడ్డమైన గడ్డి కరవడం ఆయన నైజానికి విరుద్ధమని ఇంతకాలం భావిస్తూ వచ్చాము. అందువల్లనే ఆయనకు ప్రజలలో ప్రత్యేక గౌరవం. కానీ ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్నది అందుకు పూర్తి విరుద్ధం. ప్రభుత్వాన్ని నిలబెట్టే బాధ్యతను రిలయన్స్ అధినేతలలో చిన్నవాడైన అనిల్ ధీరూభాయ్ అంబానీకి అప్ప చెప్పారు. ప్రతిపక్ష ఎమ్పీలను తమ వైపుకు తెచ్చే బాధ్యతను ఆయనకే అప్ప చెప్పారు. ఆయనకు తెల్సిన ఒకే ఒక విద్య డబ్బు వెదజల్లడం. నాతో వస్తే మీ మీద ధన వర్షం కురిపిస్తా అని ఎమ్పీలను ప్రలోభ పెడుతున్నాడు అనిల్ అంబానీ. ఒక్కొక్కరికి 20కోట్ల రూపాయలతో మొదలైన వేలం పాట ఇప్పుడు 50 కోట్లు చేరుకున్నదని వదంతులొస్తున్నాయి. మరొకప్రక్క కాంగ్రెస్ వ్యతిరేక పక్షాల తరపున అదే రిలయన్స్ అధినేతలలో అగ్రజుడైన ముఖేష్ అంబానీ రంగంలోకి దిగాడు. తమ్ముడికి పోటీగా ఆయన ద్రవ్యాన్ని ద్రవం వలె ప్రవహింప చేయడానికి కాలువలు తవ్వుతున్నాడు. ఇద్దరు అన్నదమ్ములూ చెరొక రెండు వేల కోట్ల రూపాయలు వెచ్చించడానికి సిద్ధంగా వున్నారని వార్తలు చెప్తున్నాయి.

ఎంత నీచం.... ఎంత హేయం... ఈ పరిణామం. నూరు కోట్ల మంది ప్రజల పాలనకు బాధ్యురాలైన ప్రభుత్వాన్ని ఇద్దరు వ్యాపారుల చేతుల్లో పెట్టడం ఘోరమైన నేరం. ప్రజాస్వామ్యానికి ఇంతకంటే అపచారం, ఇంతకంటే అప్రతిష్ట వేరొకటి వుండదు. అమెరికాతో అణు ఒప్పందం మీద తలెత్తిన వివాదంతో ప్రభుత్వం అస్థిరత్వానికి లోనైనది. సిద్ధాంత పరమైన, విధాన పరమైన వైరుధ్యమది. ప్రధాని మన్మోహన్ సింగ్ తన విధానం సరైనదని, దేశ హితం కోరేదని మనస్ఫూర్తిగా నమ్మితే, ఆ మేరకు పార్లమెంటుకు నచ్చ చెప్పి, ఆమోదం పొందాలి. అది చేతకానప్పుడు గౌరవంగా పదవి నుంచి దిగిపోయి, ప్రజల తీర్పు కోరాలి. ఆయన మాటలు తమకు మంచి చేస్తాయనుకొంటే ప్రజలే అణు ఒప్పందానికి ఆమోదం తెలుపుతారు. అంతే తప్ప, దబ్బిచ్చి ఎమ్పీలను కొని, వ్యాపార ప్రయోజనాలకు ప్రభుత్వాన్ని దాసోహం చేసి, పదవి నిలుపుకోవాలని చూడడం సిగ్గుమాలిన పని కాదా? అందుకు తెగబడే వారిని, పార్టీని ఏమని పిలవాలి? దేశభక్తులనుకోవాలా, దేశద్రోహులని నిందించాలా? ప్రతిపక్షాల ధోరణి కూడా ఇదే తీరులో కొనసాగడం మరింత బాధ కల్గిస్తున్నది. అసలు అణు ఒప్పందానికి అంత తొందర ఎందుకు? ఇప్పుడు ఒప్పందం చేసుకున్నా, మరొక 12 ఏళ్లకు కానీ తాను చెప్పే 20వేల మెగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి ఆచరణకు రాదని, ప్రధాని ప్రకటిస్తున్నాడు. 12ఏళ్ల తర్వాత జరగబోయే కరెంటు ఉత్పత్తి కోసం ఇప్పటి నుంచే ఇంత ఆగం ఎందుకు. దీనిపై సమగ్ర చర్చ జరిపి, రేపటి ఎన్నికలలో ఈ అంశాన్ని ప్రచారంలో పెట్టి, ప్రజల ఆమోదం పొందిన తర్వాత ఒప్పందం మీద సంతకం చేస్తే, కొంపలేమి మునుగుతాయి? అమెరికన్ అధ్యక్షుడిగా జార్జ్‌బుష్ వున్న సమయంలోనే ఒప్పందం చేస్తే, తన ప్రతిష్ట పెరుగుతుందన్నది మన్మోహన్ సింగ్ అభిలాష. అందు కోసం పార్లమెంటును, ప్రజా ప్రభుత్వాన్ని వ్యాపారసంస్థలకు బానిసలుగా మార్చాలా? ఒక వ్యక్తి స్వార్థం కోసం జాతి మొత్తం మూల్యం చెల్లించాలా? నీతి నిజాయితీలకు అర్థం, లంచాలు తినక పోవడం ఒక్కటే కాదు. ప్రజా జీవితంలో ప్రజల ప్రయోజనాలను బలిపెట్టి, తన పేరు, తన ప్రతిష్ట వంటి వాటికి పాకులాడడం కూడా ఒక్కొక్కసారి అనర్థదాయకమౌతుంది.

ఈ మొత్తం వ్యవహారంలో రాజకీయ పార్టీలన్నీ కల్సి ప్రజాస్వామ్యాన్ని సామూహిక మానభంగం చేస్తున్నాయి. నడివీధిలో క్రూరంగా చెరచి, ఖూనీ చేస్తున్నాయి. ఇటువంటి పోకడ వల్ల రాజకీయాలంటేనే ప్రజలకు రోత కల్గుతుంది. ప్రజాస్వామ్యం మీదనే విశ్వాసం నశించి పోతుంది. ప్రజల అవసరాలు, సమస్యల కంటే వ్యాపారుల ప్రయోజనాలకు ప్రభుత్వప్రాధాన్యత హెచ్చి, దేశానికి అరిష్టం వాటిల్లుతుంది. ఈ నేరానికి, ఈ పాపానికి దానికి పాల్పడుతున్న వారందరూ ప్రజా న్యాయస్థానంలో మూల్యం చెల్లించక తప్పదు.

50 ఏళ్లక్రితం ఈ వారం

నెల్లూరు ముచ్చట్లు

ముఖ్యమంత్రి దాక్టరేటుపై దావా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీలం సంజీవరెడ్డి గారికి ధర్మపండిత పట్టము (డాక్టర్ ఆఫ్ లాస్) బిరుదమును శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు ప్రసాదించుట క్రమవిరుద్ధమనీ, బిరుదము రద్దు జేయవలసినదిగా కోరుచూ, తిరుపతి యూనివర్సిటీ సెనేట్ సభ్యులు ఎన్.విజయరాజకుమార్ (గుంటూరు)గారు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీపై డిక్లరేషన్ దావాను,

25-7-1958

పేజీలు: 12 వెల: 0-3-0

నెల్లూరు జిల్లా మునసబ్ కోర్టులో దాఖలు చేశారు.

ఆ దావా జూరిస్‌డిక్షన్ మీద, ఆ దావా అడ్మిట్ చేసుకోదగునా, లేదా అను విషయమై ఈవారం ఆర్గ్యుమెంట్సు జరిగినవి. వాది తరపున పెనుబోలు రాధాకృష్ణ గుప్త (నెల్లూరు), ఆవుల గోపాలకృష్ణమూర్తి (తెనాలి) గారలు వాదించారు.

యింకను ఆర్గ్యుమెంట్సు కోసం కేసు 2-8-58 తేదీకి వాయిదా వేయబడి వుంది.

పుట్టపర్తి బాబా నెల్లూరు వస్తున్నారు

అనంతపురం జిల్లా పుట్టపర్తి సత్యానంద సాయిబాబా గారు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. రేపు, ఎల్లుండి (26, 27 తేదీలు) నెల్లూరు, కొడవలూరు, గండవరం వగైరా ప్రదేశాలలో భక్తులకు దర్శనమిత్తురట. నెల్లూరులో రేబాల లక్ష్మీనరసారెడ్డి గారి ఇంటిలో విడిది చేయుదురు.

వందలకొద్ది మైళ్లు పోయి దర్శించి వచ్చే నెల్లూరు మండల భక్తులకు యిదొక సదవకాశం.

పెద్దలు ఏం చేస్తున్నారు!

నెల్లూరు మోడల్ రైల్వే స్టేషన్‌లో కూర్చోను బెంచీలు, తాగను నీళ్లులేని విషయాన్ని 'జమీన్‌రైతు' వెలుగులోకి తెచ్చింది. కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి పనబాక లక్ష్మి జిల్లాలో రైల్వే సౌకర్యాలన్నీ తాను తెచ్చిపెట్టినట్లు చెబుతుంటారు. మరి నెల్లూరు స్టేషన్ పరిస్థితులు ఆమె గమనించలేదా? రాష్ట్ర ప్రభుత్వంలో నెల్లూరు జిల్లా వాసులు ఇద్దరు మంత్రులుగా వున్నారు. లోకసభ, రాజ్యసభల్లో నెల్లూరీయులు ఎనిమిది మంది ఎమ్పీలుగా వున్నా జిల్లా అభివృద్ధి విషయమై వారు చేసిందేమీ లేదు. ఈ విషయం వారికి అవమానంగా తోచడం లేదు. అదే బాధాకరం.

పి.రమణయ్య నెల్లూరు

పథకాల అమలు సరిగాలేదు!

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పలు ప్రతిష్టాత్మక పథకాలను ప్రవేశపెట్టింది. కాని వీటి అమలు సక్రమంగాలేదు. జలయజ్ఞం పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం రేషన్ డీలర్లు, స్మగ్లర్లకు మేలు చేకూరుస్తున్నది. ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీకే రుణాల పథకాలు ముందుకు సాగడం లేదు. రైతు రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ మాత్రం ఫరవాలేదు. వీటికి తోడు ముఖ్యమంత్రి ఒంటెద్దు పోకడలు, కరెంట్ కోత, చిరంజీవి పార్టీ పెట్టడం, బెల్ట్ బ్రాండీ షాపులు ఎక్కువ కావడం, వరికి గిట్టుబాటు ధర లేకపోవడం పార్టీని ఇబ్బంది పెట్టేట్లున్నాయి. ముఖ్యమంత్రి ఇది తెలుసుకోవడం మంచిది.

పి.ఆర్.రెడ్డి నెల్లూరు

సోనియాగాంధీకి స్వాగతం!

కృష్ణపట్నం పోర్టు ప్రారంభం, జెన్‌కో విద్యుత్ కేంద్రాల శంకుస్థాపన, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవాల కోసం నెల్లూరు జిల్లాకు వస్తున్న యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఈ ప్రారంభోత్సవాలన్నీ జిల్లా ప్రగతికి బాటలు వేస్తాయి. ప్రస్తుతం చెబుతున్నట్లుగా కృష్ణపట్నం ఓడరేవులో అభివృద్ధి ఊపందుకొంటే నెల్లూరు ఆర్థికంగా మరింత పురోభివృద్ధి సాధిస్తుంది. ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలొస్తాయి. ఎన్నో ఏళ్ల కల నిజమౌతున్నందుకు జిల్లా వాసులంతా ఆనందపడాల్సిన సమయమిది.

పి.అరుణకుమారి నెల్లూరు

తెలంగాణా ఇలా వస్తుందా!

మెదక్‌లో తెలంగాణా రాష్ట్ర సమితి వారు హోటళ్లలో ఇడ్లీ, సాంబారు అమ్మారని; హోటళ్ల పేర్లలో ఆంధ్రాను తొలగించమని ఆందోళనకు దిగారు. సాంబారు, ఇడ్లీ ఆంధ్రులు అధికార పాత్రంగా తినే పదార్థాలు కాదు, తమిళులు తినే పదార్థాలు. ఈ విషయం కూడా తెలుసుకోక ఆందోళనకు దిగడం సరికాదు. వీటిని చూస్తుంటే తమిళనాడులో గతంలో హిందీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారి చేష్టలు గుర్తుకొస్తున్నాయి. రాగి సంగటి తినేవారంతా తెలంగాణా వారా? ఉపఎన్నికల్లో ఓడిపోయి తెలంగాణా రాష్ట్ర సమితి దిక్కుతోచక తిక్క పనులు చేస్తున్నదనేదానికి ఇదొక నిదర్శనంగా చెప్పుకోవచ్చు

ప్రొ॥నాగరాజారావు హైదరాబాద్

జనవాణి

అక్రమ క్రమబద్ధీకరణ!

రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీ, కార్పొరేషన్లలో కట్టడాలకు అనుమతి పొందని, ప్లాన్‌లేని వారికి క్రమబద్ధీకరణకు జూలై 15వతేది వరకు గడువిచ్చింది. 1985 నుండి డిసెంబర్ 15, 2007 తేదీ వరకు ప్లాన్లు లేకుండా కట్టుకొన్న వారంతా దరఖాస్తుకు అర్హులన్నది. నెల్లూరు నగరంలో ఐనం నడక సాగించేందుకు ఇబ్బంది కల్గించేలా పలు కట్టడాలున్నాయి. వీటిని వరికీ లించకుండానే పరిహారం కట్టించుకొని వదిలేస్తే ఎలా? డబ్బు కోసం ప్రభుత్వం కూడా అక్రమ చర్యలను ప్రోత్సహించడం సమంజసం కాదు. ఈ చర్య అక్రమార్కులు రెచ్చిపోయేలా చేస్తుంది.

ఆలూరి ఆత్మానందం నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

సోనియాగాంధీ పర్యటన వివరాలివే!

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ 17తేది 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వస్తారు. 11.10కి ఇక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఎక్కి 11.40కు నెల్లూరు కస్తూరిదేవి గ్రౌండ్‌లో దిగుతారు. ఐదు నిమిషాలపాటు అధికార, అనధికారుల పరిచయం. 11.45కు పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌కు చేరుకొని రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుంచి 12.20కు ఎసి సుబ్బారెడ్డి స్టేడియం చేరుకొంటారు. 1.20 వరకు ఇక్కడ ఏర్పాటు చేసే బహిరంగసభలో మాట్లాడనున్నారు. 1.30కు నెల్లూరులో హెలికాప్టర్ ఎక్కి 1.45కి కృష్ణాపట్నం పోర్ట్ చేరుతారు. ఇక్కడ ఓడరేవు ప్రారంభోత్సవం, జెన్‌కో విద్యుత్ ప్లాంట్ శంకుస్థాపనల అనంతరం భోంచేసి కాసేపు విశ్రాంతి తీసుకొని 3.25కు ఒంగోలు బయలుదేరి వెళ్తారు.

సోనియారాకతో ట్రాఫిక్‌ను ఆపేస్తున్నారు!

17తేది నెల్లూరులో సోనియాగాంధీ పర్యటన జనజీవనాన్ని కాస్త ఇబ్బంది పెట్టేటట్లుంది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆర్టీసి బస్టాండ్ నుంచి రాజరాజేశ్వరి గుడి వరకు మెయిన్ రోడ్డులో దైకస్ రోడ్డు నుంచి బట్వాడిపాళెం వరకు పొదలకూరు రోడ్డులో ట్రాఫిక్‌ను అనుమతించరు. సైకిల్, స్కూటర్, ఆటో, బస్సులు దేనికి మినహాయింపులేదని ఎస్పీ మల్లారెడ్డి స్పష్టంచేశారు. 17 తేది ఉదయం ఏడుగంటలలోపే జనం తమ పనులు చేసుకొని సోనియాగాంధీ వెళ్లేవరకు ఇళ్లలో కూర్చోవడం ఉత్తమమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవం, ఎసి స్టేడియంలో జరిగే సభకు హాజరయ్యే జనం ఇరుగాళమ్మ గుడి, కొండాయపాళెం, అయ్యప్పగుడి ప్రాంతాల్లో వాహనాలు దిగి నడిచి రావాలి. ఎస్పీజి సూచనల మేరకు చేస్తున్న ఈ భద్రతా ఏర్పాట్ల వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, సహకరించాలని కలెక్టర్, ఎస్పీలు కోరారు.

బియ్యం ధరలకు రెక్కలు

గడచిన మాసం రోజుల వ్యవధిలో బ్రహ్మాండంగా ధాన్యం పండే మన జిల్లాలోనూ బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోవడం ఆందోళనకు గురిచేస్తున్నాయి. జూన్ నెలలో 25 కిలోల మసూరి బియ్యం బస్తా 450 రూపాయలకు అమ్మగా ఈ నెలలో అదే బస్తా 550 రూపాయలయ్యింది. ఇంకా పెరుగుతుందని బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. కారణాలు చెప్పడం లేదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బియ్యం కిలో 22 రూపాయలమ్ముతున్నాయి. రెండు రూపాయలకు కిలో బియ్యం రేషన్ షాపులల్లో దొరకడం లేదు. బహిరంగ మార్కెట్‌లో 22 రూపాయలు వెచ్చిస్తున్నా మంచి బియ్యం దొరకడం లేదు. ఈ వ్యవహారంలో ఎవర్ని తప్పుపడదాం?

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్‌పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలస్

ఇష్టమొచ్చినట్లు విద్యుత్‌కోత

నెల్లూరు నగరంలోనూ ఇష్టమొచ్చినట్లు విధిస్తున్న విద్యుత్ కోతకు జనం సతమతమవుతున్నారు. అధికారికంగా ఉదయం ఏడుగంటల నుంచి తొమ్మిది గంటల వరకు విద్యుత్‌కోత ముందు విధించేవారు. 14 తేది ఈ కోత నాలుగు గంటలకు పొడిగించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆగిన విద్యుత్ సరఫరా రాత్రి 7-30 వరకు తిరిగి పునరుద్ధరించలేదు. మధ్య మధ్యలోనూ విద్యుత్‌కోత విధిస్తున్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో ఎప్పుడు విద్యుత్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలుసుకోను చిలక జోస్యానికి వెళ్లే పరిస్థితులు ప్రస్తుతమున్నాయి.

డిఎస్పీ ఇంటికి కోవూరు ఇటుకలు!

జిల్లాలో తన సర్వీసంతా వివిధ హోదాల్లో పని చేసిన నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరారెడ్డి గుంటూరు జిల్లాలో స్వగృహం కట్టుకొంటున్నారు. ఈ ఇంటి నిర్మాణానికి ఆయన ఇటుకలు సేకరించి ఇచ్చే బాధ్యతలను కోవూరు పోలీసులకు అప్పజెప్పారు. దీంతో ఎస్ఐ గంగా వెంకటేశ్వర్లు సాలుచింతల, కోవూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని బట్టీల వారిని బెదిరించి ఇటుక లోడ్లు గుంటూరుకు పంపిస్తున్నాడట. నెల్లూరు రూరల్ పోలీసులు డిఎస్పీ ఇంటి కోసం ఇటుకలు సేకరించే పనిలో పడ్డారు. వీరారెడ్డికి పెద్ద మనిషిగా పేరుంది. ఆయన ఈ చిల్లర ఇటుకల కోసం ప్రాకులాడడం ఏమిటో?

పెద్దహోటళ్లలో అసాంఘిక కార్యక్రమాలు

నెల్లూరు నగరంలో పెద్దహోటళ్లు అసాంఘిక కార్యక్రమాల అడ్డాగా మారాయి. హోటళ్లలోని ఏసిరూముల్లో పేకాట, మద్యపాన సేవనం, వ్యభిచారం జోరుగా సాగుతుంది. ఇదంతా బాగా బలసిన వాళ్లే చేస్తున్నారు. నగర పోలీసులకు ఈ విషయాలన్నీ తెలుసు. కానీ వీరి మౌనం వెనుక ఏదో మర్మం దాగున్నట్లుంది.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురిమృతి

కోవూరు సమీపంలోని పడుగుపాడు వద్ద జాతీయ రహదారిపై 14 తేది జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో ఐదుమంది దుర్మరణం పాలయ్యారు. వేగూరు పంచాయితీ మజరాగ్రామం వల్లిపాళెంకు చెందిన పసుపు లేటి సుధాకర్ తన కుమారుడు చిన్నాతో కలసి మేకల కోసం బ్రహ్మదేవం వెళ్లి ఆటోలో వస్తుండగా ఎదురుగా వస్తుండిన లారీ ఢీ కొట్టింది. సుధాకర్, చిన్నాలతో పాటు ఆటోలో వున్న మరో ముగ్గురు మృతిచెందారు.

సిబిఐ వలలో బ్యాంకు మేనేజర్

లంచం తీసుకొంటుండిన బ్యాంక్ మేనేజర్‌ను సిబిఐ అధికారులు పట్టుకోవడం జిల్లాలో సంచలనం సృష్టించింది. కావలికి సమీపంలోని గౌరవరం గ్రామంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ అశ్వినీకుమార్‌రెడ్డి, ఓ రైతుకు రుణం ఇవ్వను 10 వేలు లంచం తీసుకొంటూ సిబిఐకి పట్టుపడ్డారు. గ్రామంలో ఈ వ్యవహారం పెద్ద గందరగోళానికి దారి తీసింది.

హెడ్‌నర్సును భర్తే హత్యచేశాడు

నెల్లూరు ప్రసూతి హాస్పిటల్ హెడ్‌నర్సుగా పనిచేస్తుండిన సుజనీ (34)ను ఆమె భర్తే హత్యచేసినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. సుజనీకి ఎనిమిదేళ్ల క్రిందట అరుణ్‌కుమార్‌తో వివాహమైంది. ఏ పని చేయకుండా ఖాళీగా తిరిగే అరుణ్‌కుమార్ మద్యానికి బానిసయ్యాడు. తరచూ భార్యతో గొడవ పడుతుండే అరుణ్‌కుమార్ సుజనీ అమెరికా వెళ్లను ఏర్పాట్లు చేసుకొంటుండడం ఆగ్రహాన్ని తెప్పించింది. దీంతో 11తేది ఆమెకు సైనేడ్ ఇచ్చి చంపినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది.

నెల్లూరు వన్‌టౌన్ ఎస్ఐగా కిషోర్‌కుమార్

నెల్లూరు వన్‌టౌన్ ఎస్ఐగా కిషోర్‌కుమార్‌ను నియమించారు. కిషోర్‌కుమార్ గతంలో పొదలకూరు ఎస్ఐగా పనిచేశారు. ఈ బదలీల్లోనే నెల్లూరు మూడవ నగర క్రైం ఎస్ఐగా పనిచేసే ఎం.వెంకటేశ్వర్లును వెంకటాచలంకు, విఆర్‌లో వున్న కమలాకర్‌ను తడకు బదలీ చేస్తూ గుంటూరు రేంజ్ డిఐజి జయరామిరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

హోటళ్లను స్వాధీనం చేసుకొన్న జెసి!

సోనియాగాంధీ పర్యటనకు వస్తున్న ప్రముఖుల బస కోసం నెల్లూరు నగరంలోని లాడ్జీలన్నింటిని 15తేది మధ్యాహ్నం నుంచి జాయింట్ కలెక్టర్ రాజేంద్రప్రసాద్ స్వాధీనం చేసుకొన్నారు. అంతకు మునుపే లాడ్జీలను బుక్ చేసివున్న వారిని సైతం బయటకు పంపడం విమర్శలకు దారి తీసింది. దరిదాపులు జిల్లా అధికారులంతా ర్యాంకర్లు కావడంతో పై నుంచి వచ్చిన ఆదేశాలు పాటించడం తప్ప సొంత బుర్రలతో ఆలోచనే చేయడం లేదు.

సాయిబాబా గురుపూర్ణిమ

నెల్లూరు గాంధీనగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు 18తేది నుంచి 27 తేది వరకు జరుగుతాయి. 25 తేది బాబా నగరోత్సవం, 27తేది మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. ప్రతి రోజు బాబాకు ఏకాదశ రుద్రాభిషేకాలు, సహస్రనామ పూజలు జరుగుతాయి. సాయంత్రం సెంట్రల్‌బ్యాంక్ ఆవరణంలో డాక్టర్ మైలవరపు శ్రీని


తరువ 14వ పేజీలో

జీవప్రదాతకు సజలనయన ప్రణామం!



20వ తేదికి 15 సంవత్సరాలు గడుస్తాయి - ఈ 15 సంవత్సరాలు పదిహేను యుగాలుగా కన్పిస్తున్నాయి. తుది శ్వాస విడిచే వరకు పత్రికా సంపాదకత్వమే తన ప్రాణంగా భావించి, పత్రిక భవిష్యత్తు కోసం జీవితం పణంగా పెట్టిన జమీన్‌రైతు జీవ ప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి గారి ఎడబాటు - ఎన్నేళ్లు గడిచినా దుర్భరంగానే కన్పిస్తున్నది. 15వ వర్ధంతి సందర్భంగా సజల నయనాలతో ఆయన్ను స్మరించుకొంటున్నాము; ప్రణమిల్లుతున్నాము.

- జమీన్‌రైతు కుటుంబం



కృష్ణపట్నం ఓడరేవు కోరిక ఈనాటిది కాదు!

కృష్ణపట్టణాన్ని ఓడ రేవుగా అభివృద్ధి చేయాలన్న కోరిక నెల్లూరు జిల్లా వాసులలో ఎంతో కాలం నుంచి వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెల్లూరుకు వచ్చే పోయే ప్రతి మంత్రికి, గవర్నర్‌కు ఈ కోరికతో వినతి పత్రం ఇవ్వడం అనవాయితీగా మారింది. ప్రతి ఎన్నికలలో ఈ ప్రస్తావన వచ్చేది.

అబ్బయ్యనాయుడు బంగ్లా

చాలామంది మంత్రులు, ఉన్నతాధికార్లు ఆ మొర విన్నవారి వలెనే నటించేవారు. అది వినగా కృష్ణపట్నం వరకు వెళ్లేవారు. అంత పెద్దవాళ్లు స్వయంగా వెళ్లడమంటే, ఆ సమస్యకు మోక్షం వచ్చినట్లే అని ఆశ పడేవారు జనం. కానీ, వారక్కడకు వెళ్లేది ఓడరేవు నిర్మాణం పరిశీలించడానికి కాదు, అబ్బయ్యనాయుడు బంగ్లాలో విలాసాలు అనుభవించడానికి అని ఆలస్యంగా కానీ అర్థమయ్యేది కాదు. ఓడ రేవుకు కూతవేటు దూరంలోని ఒక చిన్న ద్వీపంలో, అబ్బయ్యనాయుడు అనే విలాసపురుషుడు చాలా సంవత్సరాలు ఒక బంగ్లా నిర్వహించేవాడు. అందులో ఆతిథ్యం స్వీకరించేవారికి ఇలలో వైకుంఠం కన్పించేదని ప్రతీతి. సాధారణ మనుషులకు అందులో ప్రవేశం వుండేది కాదు. కృష్ణపట్నం ఓడ రేవులో వున్న ట్రావెలర్స్ బంగ్లా నుంచి ఆ ద్వీపానికి పడవలో మాత్రమే వెళ్లాలి.

> "దేశంలోని ఓడరేవులలో ఎక్కడాలేని వసతి కృష్ణపట్నంలో వుంది. సముద్ర ముఖ ద్వారం నుంచి కొన్ని కిలోమీటర్ల మేర వెనక్కు ప్రవహించే కండ్లేరు నది వాటిలో ఒకటి."

చిరస్మరణీయుడు నాయుడు దశరథరామిరెడ్డి

వేర్‌హౌస్ గోడౌన్ల నిర్వహణలో జగత్ ప్రసిద్ధి సంపాదించిన స్వర్గీయ నాయుడు దశరథరామిరెడ్డి కృష్ణపట్నం రేవు అభివృద్ధి కోసం చేసిన కృషి చిరస్మరణీయమైనది. ప్రభుత్వం చేయలేక పోయిన పని, ఒక సాధారణ వ్యక్తిగా తాను నెరవేర్చాలన్న తలంపుతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, అంతర్జాతీయ స్థాయి ఎరువుల కంపెనీలలో తనకున్న పలుకుబడినంతటినీ వినియోగించి, 1988లో మొట్ట మొదటిసారిగా ఈ ఓడరేవుకు భారీ స్టీమర్ తెప్పించారాయన. అందుకోసం తన స్వంత ఖర్చులతో పోర్టు కన్సల్టెంట్లను రప్పించి, సమగ్ర సర్వే చేయించారు. సరిగ్గా శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేస్తే, తూర్పు తీరంలో అతి పెద్ద ఓడ రేవుగా అవతరించడానికి తగిన వనరులున్న సహజ సిద్ధమైన ఓడరేవని నిగ్గు తేల్చారు కన్సల్టెంట్లు. ఆ నివేదిక ప్రభుత్వానికి ఇస్తే, పట్టించుకోలేదు. అయినా సరే పట్టు వదలకుండా విదేశాల నుంచి కొన్ని లక్షల టన్నుల ఎరువులను ఈ రేవు ద్వారా దిగుమతి చేశారు. భారీ స్టీమర్లను సముద్రంలో ఐదారు కిలోమీటర్ల దూరంలో లంగరు వేసి, అక్కడ నుంచి కాకినాడ పడవల ద్వారా ఎరువులను ఒడ్డుకు చేర్చేవారు. అయితే ఒక సమయంలో మూడు నాలుగేళ్లు వరసగా వానలు పడక, కరువు పరిస్థితులు ఏర్పడడంతో కండ్లేరు ముఖ ద్వారంలో పెద్ద ఇసుక మేట వేసింది. దానివల్ల సముద్రం నుంచి పడవలు తిప్పడం వీలు కాలేదు. ఆ ఇసుక మేటను తొలగించడానికి ఒక డ్రెడ్జర్ ఇవ్వమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరాడు. కాకినాడ రేవు వద్ద వున్న డ్రెడ్జర్‌ను మూడు నెలల పాటు అద్దెకు ఇస్తే చాలు కృష్ణపట్నం ఓడ రేవుకు స్వీమర్లు తెస్తానని విన్నవించాడు. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దానితో విధిలేక తన ప్రయత్నాలను మానుకున్నారాయన. ఆనాటికి జిల్లాలో రాజకీయ పెత్తనం చేస్తున్న నేతలెవరైనా కొంచెం మనసు పెట్టి వుంటే, కృష్ణపట్నం ఓడ రేవు ప్రభుత్వ నిర్వహణలోనే ఈ పాటికి ఎంతో అభివృద్ధి సాధించి వుండేది.



ప్రారంభానికి ముందే ఓడలొచ్చిన రేవిది.

నాయుడు దశరథరామిరెడ్డి గారికి వార్ధక్యం సమీపించిన తర్వాత ఆయన కుమారులిద్దరూ దీని మీద శ్రద్ధ పెట్టలేదు. వారి వ్యాపార కార్యస్థానం బొంబాయి, ఢిల్లీలకు మారిపోయింది. నాయుడు కేశవరెడ్డి బొంబాయి పక్కన కొత్తగా అభివృద్ధి చెందుతున్న నవసేన పోర్టులో ఒక స్వంత జెట్టీ నిర్మించారు. ఢిల్లీలో పెద్ద కంటైనర్ కేంద్రం నెలకొల్పారు. కేంద్ర ప్రభుత్వంలో ఆయనకు అపారమైన పలుకుబడి వుంది. కానీ ఏమి లాభం, తన తండ్రి వలె ఆయనకు నెల్లూరు మీద అణువంత ప్రేమ లేదు. నెల్లూరీయులెవరికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతుంటారాయన.

చంద్రబాబు చొరవ

ఈ దశలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు 1995లో మరొకసారి కృష్ణపట్నం ఓడ రేవుకు మోక్షం కల్గించడానికి మనసు పెట్టాడు. నాట్కో అనే మందుల కంపెనీకి ప్రైవేటు రంగంలో దీన్ని అభివృద్ధి చేసేందుకు లైసెన్స్ ఇచ్చారు. వారు ఆర్భాటంగా పునాదిరాయి సభ అయితే పెట్టారు కానీ, ఆ తర్వాత పని అంగుళం ముందుకు కదలలేదు. అప్పటికి వారి సంస్థ ఆర్థిక ఇబ్బందులలో కూరుక పోవడంతో ఇది వారికలివి కాలేదు. పదేళ్లకు పైగా అది మూల పడిపోయింది. చివరకు నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ అధినేత సివి.రావు దీన్ని చేపట్టారు. అనుకున్నదానికంటే ముందుగానే పూర్తి చేయడమే కాదు, అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు పెద్దదిగా భారీ పోర్టుగా కార్యకలాపం. కడప జిల్లా ముగ్గురాళ్లు, ప్రకాశం జిల్లా గ్రానైట్ రాళ్లకు కూడా ప్రత్యేక ఏర్పాట్లున్నాయి. మద్రాసు ఓడ రేవులో దిగుమతి ఆలస్యమయ్యే పరిస్థితులలో ఇక్కడకు తరలి వచ్చే సాధారణ వస్తు సామగ్రి కోసం కంటైనర్ హ్యాండ్లింగ్ యూనిట్ కూడా నెలకొల్పుతున్నారు. ఏటా 160 లక్షల టన్నుల ఎగుమతి, దిగుమతులకు ఇక్కడ వసతి వుంది. రెండవ దశలో ఈ పరిమాణం



రేవు అభివృద్ధికి పాటుపడిన నాయుడు దశరథరామిరెడ్డి.

దీనికి ఐదారు రెట్లు అధికంగా వుండబోతుంది.

సహజసిద్ధమైన ఓడ రేవు

దేశంలోని ఓడ రేవులలో ఎక్కడా లేని వసతి కృష్ణపట్నంలో వుంది. సముద్ర ముఖ ద్వారం నుంచి కొన్ని కిలోమీటర్ల మేర వెనక్కు ప్రవహించే కండ్లేరు నది వాటిలో ఒకటి. చాలా లోతైన నది ఇది. కొన్ని దగ్గర్ల 200 నుంచి 300 అడుగుల లోతు వుంటుంది. అందువల్ల ఎంత భారీ స్టీమర్‌ను అయినా నేరుగా సముద్రం నుంచి ఒడ్డుకు తెచ్చేయవచ్చు. సాధారణంగా ఓడ రేవులలో సముద్రంలోకి జెట్టీలు కడతారు. అందుకు ఖర్చు ఎక్కువ;

తరువ 14వ పేజీలో



స్వాగతం





శ్రీమతి వసంతాక లక్ష్మి



శ్రీమతి రాజ్య లక్ష్మి



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి



శ్ర ఆదాల ప్రభాకింద్ధ



శ్రీమతి పులిమి శైలజ

సుస్వాగతం





పేదల ప్రాణాలకు సంజీవని రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం

యుపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియ గాంధీ

అమృత హస్తాల మీదుగా నెల్లూరులో ప్రారంభం... ఆనందకరం



మూరాల వెంకటేశ్వర్లు
డిప్యూటి మేయర్



ముందడ రాజే
1వ డివిజన్



షేక్ మస్తాన్ బి
2వ డివిజన్



బద్రి మంజూల
3వ డివిజన్



సంక్రాంతి కళ్యాణి
4వ డివిజన్



పి. ఓం ప్రకాష్
5వ డివిజన్



కొమ్మెర ప్రసాద్
6వ డివిజన్



కె. శేషయ్య
7వ డివిజన్



లత మహిపాల్
8వ డివిజన్



ఉషారాణి
9వ డివిజన్



వై.వి. సుబ్బారావు
10వ డివిజన్



కె. కొండమ్మ
11వ డివిజన్



కోటంరెడ్డి సంధ్య
12వ డివిజన్



వి. లలితారామ్
13వ డివిజన్



యు. అదిశేషయ్య
14వ డివిజన్



డి. అనురాధ
15వ డివిజన్



యు. శేషరాళు
16వ డివిజన్



ఎమ్.రాజి
17వ డివిజన్



పీరిగిరి చక్రవర్తి
18వ డివిజన్



ఎస్. రమాదేవి
19వ డివిజన్



పి.రజని
21వ డివిజన్



కె. తిరుపతినాయుడు
22వ డివిజన్



మేకల నరేంద్రరెడ్డి
23వ డివిజన్



ఫాహీనా బేగం
24వ డివిజన్



సిహెచ్. సుభాషిణమ్మ
26వ డివిజన్



సిహెచ్. సుభాషిణమ్మ
27వ డివిజన్



ఆర్. వెంకటలక్ష్మి
28వ డివిజన్



ఎం. కామాక్షి
29వ డివిజన్



భర్గా వెంకయ్య
30వ డివిజన్



ఎం. శాలిని
31వ డివిజన్



మదన్‌మోహన్‌రెడ్డి
32వ డివిజన్

భానుశ్రీ
33వ డివిజన్

టి. వెంకటేశ్వర్లు
34వ డివిజన్

పి. సురేష్
35వ డివిజన్

దాళ్ల సరసింహారావు
36వ డివిజన్

పి. రామకుమార్
37వ డివిజన్

బలినా ముస్తాన
39వ డివిజన్

పి. రామ్మోహన్‌రెడ్డి
40వ డివిజన్

ఎజయకుమార్‌రెడ్డి
41వ డివిజన్

భక్తవత్సలు సుబ్బారావు
42వ డివిజన్

ఎస్ వెంకయ్య
43వ డివిజన్

సందాని బాషా
44వ డివిజన్

దువ్వూరి శరత్‌చంద్ర
45వ డివిజన్

కె. వెంకటసుధీర్
46వ డివిజన్

కమ్మెర శ్రీనివాసులు
47వ డివిజన్

ధారా మరియమ్మ
48వ డివిజన్

మునాఫ్
49వ డివిజన్

కత్తి శ్రీనివాసులు
50వ డివిజన్

డా॥ టి. ఎస్.ఆర్. అంజనేయులు
కమిషనర్

నగర పాలక సంస్థ, నెల్లూరు.

మేనుబోలులో భూ కుంభకోణం

జిల్లాకు పలు పరిశ్రమలు తరలి వస్తుండడంతో భూముల విలువ పెరిగింది; పలు అవినీతి, అక్రమాలు జరిగేందుకు ఆస్కార మేర్పడింది. మనుబోలు జాతీయ రహదారిపై సర్వే నెంబరు 182 నుంచి 200 వరకు 40 ఎకరాల భూమిని కొందరు నాయకులు ఒక పథకం ప్రకారం కబ్జా చేశారు. 1908

తప్పుడు పత్రాలతో అమ్మకం

సంవత్సరంలో బ్రిటీష్ దొరలు కృష్ణ మాచల స్వతం ధర్మకర్త వెంకట రంగాచార్యులకు అన్‌సెటిల్డ్ ఇనామ్ క్రింద ఈ భూమి ఇచ్చారు. రంగాచార్యులకు వారసులు ఎవ్వరూ లేకపోవడంతో ఈ భూమి వాస్తవానికి ప్రభుత్వానికి చెందాలి. కాని జట్లకొండూరుకు చెందిన ఓ వ్యక్తి తాను రంగాచార్యులు వారసుడినని దొంగ పత్రాలు సృష్టించి ఈ భూమిని ఆక్రమించుకొని ప్రస్తుతం కోట్లాదిరూపాయలకు అమ్ముకొంటున్నాడు. గ్రామంలోని సర్వే నెం.97లోని

తొరవ 14వ పేజీలో



సోనియాగాంధీ రాక సందర్భంగా నెల్లూరు కస్తూరిదేవి స్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలిపాడును పరిశీలిస్తున్న మంత్రులు రామనారాయణరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ, కన్నా లక్ష్మీనారాయణ, కలెక్టర్ రామ్‌గోపాల్, ఎస్పీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు.

ఆ ఐదుగురి చుట్టూ ఆత్మకూరు రాజకీయం!

ఆత్మకూరు రాజకీయం ఇక్కడ రాజకీయంచేసే ఐదు మంది నేతల చుట్టూ తిరుగుతుంది. పునర్విభజన తర్వాత ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్వంత మండలమైన మర్రిపాడు ఆత్మకూరులో కలవడంతో ఈ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు రానున్న రోజుల్లో సమూలంగా మారవచ్చన్న వార్తలొస్తున్నాయి. ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తాడన్నది ఆయన ఒక్కడికే తెలుసు. ప్రస్తుతం కొమ్మి లక్ష్మయ్య నాయుడికి మిత్రులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ సుందర రామిరెడ్డి, ఆయన కుమారుడు ఎమ్మెల్సీ రాఘవేంద్రరెడ్డిలు అసెంబ్లీ ఎన్నికల సమయానికి ఏ పార్టీలో వుండబోతున్నారో ఎవరికీ అంతుబట్టడం లేదు. కొమ్మి రాజకీయ పతనమే తన ఏకైక అజెండాగా రాజకీయాల్లోకి వచ్చిన

ఎవరెటు వెళ్తారన్నది సస్పెన్స్?

బొల్లినేని కృష్ణయ్య, కొమ్మి కదలికలను బట్టి తన నిర్ణయం ప్రకటిస్తానంటున్నారు. మొత్తం మీద ఆత్మకూరు రాజకీయ యవనికపై ఈ ఐదుగురు నేతల పోకడలపై ప్రస్తుతం గ్రామస్థాయి రాజకీయ వర్గాల్లో రసవత్తర చర్చ జరుగుతున్నది. వీరితో పరిమితమకుండా జడ్పీఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, చిరంజీవి పార్టీ తరపున డాక్టర్ బి.సుందరరామిరెడ్డి సమీప బంధువు తూమాటి శశిధర్‌రెడ్డి, తెలుగుదేశం తరపున బెంగుళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారి వల్లూరు విజయభాస్కర్‌రెడ్డి పేర్లు కూడా విన్పిస్తున్నాయి. ఇక్కడ తెలుగుదేశానికి వై.టి.నాయుడు అంతిమంగా దిక్కవుతాడా అనే అనుమానం కూడా పలువురిలో కలుగుతుంది. ఏది ఏమైనా ఆత్మకూరు రాజకీయం రసవత్తరంగా మారింది.

కాంగ్రెస్ టిక్కెట్ వీరించే బిసి ఎవీరో?

గతవారం నెల్లూరు వచ్చిన పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ప్రతి జిల్లాలో ఒక బిసి అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్ ఇస్తామని ప్రకటించారు. ఈ ప్రకటన బిసీల్లో ఆత్మవిశ్వాసంతోపాటు జిల్లాలో ఏ నియోజకవర్గం బిసిలకు కేటాయిస్తారన్న చర్చ జరుగుతుంది. పునర్విభజనానంతర జిల్లాలోని

పలువురు ఆశావహులు

వది అసెంబ్లీ నియోజకవర్గాల్లో గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాలు ఎస్‌సిలకు రిజర్వు చేశారు. మిగిలిన ఎనిమిది నియోజకవర్గాల్లో నెల్లూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ఓసిలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కావచ్చు. వెంకటగిరిలో మార్పులేకపోవచ్చు. మిగిలిన కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గం బిసీలకు కేటాయిస్తారనే దానిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. బిసి నేతల్లో కాంగ్రెస్



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేస్తున్న చిరంజీవి సేవా సమితి సభ్యులు.



డాక్టర్ జెట్టి శేషారెడ్డి స్మారకార్థం నెల్లూరు కోటమిట్ట డిపైఎఫ్‌ఐ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ దత్తాత్రేయులు, ప్రక్కన కరీముల్లా, ప్రసాద్ తదితరులు.

ఉపాధిహామిలో మస్టర్ మాయాజాలం

ఏడాదిలో కూలీలకు వంద పనిదినాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో లెక్కలేనన్ని లుకలుకలున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వ జమానాలో నడిచిన జన్మభూమి పథకానికి, ఇప్పుడు అమలవుతున్న ఉపాధి హామీ పథకానికి పెద్ద తేడా లేదు. మర్రిపాడు, ఉదయగిరి, వరికుంటపాడు, సీతారాంపురం మండలాల్లో ప్రస్తుతం పనులేమీ లేకపోవడంతో వందల సంఖ్యలో ప్రజలు ఉపాధి హామీ పనులకు పోతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి 11 వరకు పనిచేస్తే వంద రూపాయల కూలీ గిట్టుబాటవుతుంది. దీనివల్ల ఈ పనికోసం జనం ఎగబడుతుండడంతో

ఇష్టారాజ్యంగా పనులు

సందట్లో సడేమియాగా రోజా కూలీకి వచ్చే వారి పేర్లతోపాటు మరికొన్ని బినామీ పేర్లు కూడా వ్రాసుకొని అధికారులు తమ వర్సంటీజీలను రాబట్టుకొంటున్నారన్న విమర్శలొస్తున్నాయి. కూలీల జాబితాలో మరణించినవారి పేర్లు కూడా చోటుచేసుకోవడం దీనికి తార్కాణం. గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శి, క్షేత్ర సహాయకుల పర్యవేక్షణలో పనులు జరగాల్సి వున్నా పంచాయితీ కార్య

తొరవ 14వ పేజీలో

గన్‌మెన్ల లంచావతారం

జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేల గన్‌మెన్లు చిల్లర వసూళ్లకు బాగా అలవాటు పడిపోయారు. గన్‌మెన్లకు మెహర్బానీ కోసం ప్రజాప్రతినిధులు వంద, యాభై ఇవ్వడం అలవాటయ్యింది. ఇప్పుడది దురలవాటుగా మారి గన్‌మెన్లు సర్పంచ్‌లు, ఎమ్పీటీసిలు, గ్రామ, మండల నాయకులు ఎవరు తారసపడినా రెండు వందలివ్వమంటున్నారు. ఈ మొత్తాలు కూడా జేబుల్లోలేని నాయకులు జిల్లాలో లెక్కలేనంత మంది వున్నారు. గన్‌మెన్లకు మంచి జీతాలిస్తున్నా ఈ లంచాల కోసం కక్కుర్తి ఏమిటని గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు నసుగుతున్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, మంత్రుల దగ్గర

దడుచుకొంటున్న ఛోటాలు

వున్న గన్‌మెన్లంతా చిల్లరకోసం చేయిచాపే వారే. వీరిని అదుపు చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు స్వీకరించక తప్పదేమో?

పంచాయితీల్లో పట్టు కోల్పోయిన కాంగ్రెస్

వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని దక్షిణి మండలంలోని వెల్లంపల్లి,

తొరవ 14వ పేజీలో




ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న రెవిన్యూ ఉద్యోగుల సంఘం నేత రవీంద్రబాబు, ప్రక్కన రెహనాబేగం, కలెక్టరేట్ ఎడి శ్రీనివాసులు, బాబురెడ్డి తదితరులు.

సోనియా పేరిట అధికార దుర్వినియోగం

కార్లు, బస్సులను సీజ్ చేసిన రవాణాధికారులు



ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ నెల్లూరు రాకను పురస్కరించుకొని పోలీసులు, రవాణాశాఖాధికారులు బలవంతంగా వాహనాలు సేకరించే పనిలో పడ్డారు. సోనియాగాంధీ కాన్వాయ్, భద్రతా సిబ్బందికి వందల సంఖ్యలో కార్లు అవసరం. ఇటీవల నెల్లూరు వచ్చిన రవాణా మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రవాణాశాఖాధికారులకు వీటి సేకరణపై మౌఖిక ఆదేశాలివ్వడంతో వీరంతా రెచ్చిపోయారు. రోడ్డుపై కొత్త కారు కనిపిస్తే చాలు ఆపి; ఏదో ఒక కుంటిసాకు చెప్పి సీజ్ చేసేస్తున్నారు. ఇప్పటికే ఈ విధంగా 200 కార్లు సేకరించి రవాణాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో పెట్టుకొన్నారు. నెల్లూరులో జరిగే సోనియా బహిరంగ సభకు జన సమీకరణ నిమిత్తం ప్రైవేటు బస్సులతో పాటు సిటీ బస్సులు 16తేది సాయంత్రం నుంచి అందుబాటులో వుండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ బస్సులను ఎమ్మెల్యేలకు అప్పగించనున్నారు. గాంధీబొమ్మ, బోసుబొమ్మ, బాలాజీనగర్ స్టాండ్‌లలోని అద్దె కార్లను రవాణా శాఖాధికారులు తమ ఆధీనంలో వుండాలని ప్రకటించడంతో ఈ స్టాండ్‌లలో కార్లను యజమానులు దొంగచాటుగా ఇళ్ల దగ్గర అక్కడా ఇక్కడా పార్కింగ్ చేసి పెట్టారు. వాహనాల పేరుతో లక్షలాది రూపాయలు బిల్లులు డ్రా చేస్తూ అధికారులు చేస్తున్న కక్కుర్తి పని వల్ల అంతిమంగా సోనియా గాంధీకి చెడ్డ పేరు వస్తుంది. అధికారులు ఈ విషయం గ్రహిస్తే మంచిది.



సోనియాగాంధీ రాకకు ఏర్పాట్లు పూర్తి!

ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ 17తేది నెల్లూరుతోపాటు కృష్ణపట్నంలలో పర్యటిస్తున్న దృష్ట్యా పోలీసులు ఆమె భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల నుంచి ఐదు వేల మంది పోలీసులను నెల్లూరుకు రప్పించారు. వీరు కాకుండా నెల్లూరు పోలీసులు, వెంకటగిరి తొమ్మిదవ బెటాలియన్ పోలీసులను కూడా రంగంలోకి దించారు. సోనియాగాంధీ పర్యటించే ప్రాంతాలను గత పదిరోజుల నుంచే పోలీసులు తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. ఆమె హెలికాప్టర్ దిగే కస్తూరిదేవి స్కూల్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించే పోలీసు పెరేడ్ గ్రౌండ్, బహిరంగసభలో మాట్లాడే ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాట్ల పనులన్నీ పోలీసు పహారాలోనే సాగాయి. గత వారం రోజుల నుంచి ప్రతి నిత్యం సోనియాగాంధీ పర్యటించే ప్రాంతాల్లో


నెల్లూరు, కృష్ణపట్నంలలో కనివినీ ఎరుగని భద్రత

బాంబు స్క్వాడ్ తనిఖీలు కొనసాగుతున్నాయి. నెల్లూరు కస్తూరిదేవి స్కూల్, పోలీసు పెరేడ్ గ్రౌండ్, ఎసి స్టేడియం, కృష్ణపట్నం ఓడరేవు పరిసర ప్రాంతాలన్నీ ప్రస్తుతం పోలీసుల స్వాధీనంలో వున్నాయి. ఈ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే అదుపులోకి తీసుకొంటున్నారు. కృష్ణపట్నం ఓడరేవులో ఇద్దరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు తెలిసింది. సోనియాగాంధీ నెల్లూరులో హెలికాప్టర్ దిగి ఎక్కే వరకు పోలీసులు, ఇతర అధికారుల్లో ఒత్తిడి తగ్గేట్లు లేదు.

నెల్లూరు పెద్దాస్పత్రిలో ఆరోగ్యశ్రీ వార్డు!

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నెల్లూరులోని కార్పొరేట్ హాస్పిటళ్లలో ఇప్పటికే చికిత్స చేస్తుండగా 17తేది నుంచి పెద్దాస్పత్రిలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం ఎసి గదులను సిద్ధం చేశారు. ఆరోగ్యశ్రీ సెల్ ఏర్పాటు చేశారు. ఆపరేషన్లు చేయను ప్రైవేటు వైద్యులను

తొలవ 14వ పేజీలో



దొంగల్ని వదిలేయడంలో నెం.1 స్టేషన్!

నెల్లూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనికి మాలిన సిబ్బంది వచ్చి చేరారు. వీరు ఏ పని చేయరు. ఫిర్యాదులను సాకుగా చూపి లంచాలు వసూలు చేసుకొంటూ 'జల్సా'గా బతికేస్తున్నారు. ఈ స్టేషన్ పరిధిలో లెక్కలేనన్ని దొంగతనాలు జరుగుతున్నా వీరు స్పందించరు. దొంగలను ప్రజలు పట్టించినా వదిలేయడంలో సిద్ధహస్తులు. పెద్ద పెద్ద దొంగలను వీరు వదిలేయడం వెనుక పెద్ద మతలబులున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కడప జిల్లా రాజంపేటకు చెందిన కిరాయి హంతకుడు అర్షద్ ఆలీని నెల్లూరు కెవిఆర్ పెట్రోల్ బంక్ వద్ద ఒక మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని పోతుండగా జనం పట్టుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. అర్షద్ ఆలీపై కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లా

ప్రజలు పట్టించినా వదిలేయడం వెనుక మతలబు

లలో 30 కేసులు నమోదై వున్నాయి. మనిషి ఫోటో ఇచ్చి, అడిగిన మొత్తం ఇస్తే చాలు వారిని ఆరీ అంతమొందిస్తాడని పేరు. పల్సర్ మోటారు బైకు మీద తిరుగుతూ రోడ్లో నడిచి వెళ్లే మహిళల మెడల్లోని బంగారు గొలుసులు లాగడం ఇతనికి హాబీ. కెవిఆర్ పెట్రోల్ బంక్ వద్ద ఆలీని అరెస్ట్ చేసిన సమయంలో అతని వద్ద వున్న రెండు లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఇతని వద్ద ఇంకా నాలుగు లక్షల రూపాయల విలువ చేసే బంగారాన్ని రికవరీ చేయాల్సి వుంది. ఆరీ కాళ్లకు బేడీలు వేసి స్టేషన్‌లో కూర్చోబెట్టామని పోలీసులు చెబుతుండగా ఎలా తప్పించుకు వెళ్లాడన్నది మిస్టరీగా మారింది. పేరు మోసిన దొంగ

తొలవ 14వ పేజీలో

సంస్మరణ



మా తండ్రి పోతిరెడ్డి సుబ్బారెడ్డి గారు

మీరు మా మంచి భౌతికంగానే దూరమయ్యారు; మీరు లేని లోటు ఎప్పటికీ తీరనిది; మరవాలన్నా మరవరాని మీ జ్ఞాపకాలతో నిత్యం మా హృదయాలు బరువెక్కుతుంటాయి. మధుర తీరాల లోనే మీరు, మీ చల్లని చూపులు మాపై నిత్యం ప్రసరింపజేయండి; అనుక్షణం దేవునిలా మాకు అండగా వుండండి. మీ ఆశయాలు, ఆదేశాలతో పాటుగా ముందుకు. 10 సంవత్సరములు పూర్తయినా ఇప్పటికీ మీరు మా కళ్ళ ముందు తిరుగుతున్నట్లే వుంది. 16.7.2008తేది 10వ వర్ధంతి సందర్భంగా వారిని సంస్మరించుకుంటూ వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో...

పోతిరెడ్డి శ్యామసుందర్‌రెడ్డి - పోతిరెడ్డి వినీల్‌కుమార్‌రెడ్డి

తల్లి: రుక్మిణమ్మ భార్య: శారద

అత్త: తిరుమూరు కృష్ణవేణమ్మ

బావమరుదులు: టి.ఎల్.ప్రసాద్‌రెడ్డి... జయశ్రీ (USA)

టి.వరదారెడ్డి... మల్లీశ్వరి (USA)

టి.కృష్ణారెడ్డి

తోరల్లుళ్లు: శ్రీమతి & శ్రీ రమణారెడ్డి, శ్రీమతి & శ్రీ సిద్ధారెడ్డి

తోరణపు కుమార్తెలు, అల్లుళ్లు

సుధామధురి... వెంకటకృష్ణారెడ్డి K. (USA); మౌనిజ... శ్రీధర్‌రెడ్డి M. (USA);

సుబోలు శ్రీధర్‌రెడ్డి... జ్యోతి (USA); S వెంకటకృష్ణారెడ్డి... శాలిని; S శ్రీనివాసరెడ్డి... పోతిరెడ్డి


ప్రపంచ స్థాయి 'కృష్ణపట్నం' ఓడరేవు ప్రారంభోత్సవం
గౌరవనీయులైన శ్రీమతి సోనియా గాంధీ, ఛైర్‌పర్సన్-యునైటెడ్ ప్రోగ్రెసివ్ ఎలయెన్స్ మరియు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు కృష్ణపట్నం ఓడరేవును గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖరరెడ్డిగారి సమక్షంలో జాతికి అంకితం చేస్తారు.
గౌ॥ శ్రీమతి సోనియా గాంధీ
ఛైర్‌పర్సన్-యుపిఎ & ప్రెసిడెంట్-ఐయన్‌సి
గౌ॥ డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
గౌ॥ డా॥ మన్మోహన్ సింగ్
భారతదేశ ప్రధానమంత్రి
గౌ॥ శ్రీ యం. వీరప్ప మొయిలీ
గౌ॥ శ్రీ డి. శ్రీనివాస్
గౌ॥ శ్రీ యస్. జనార్ధన రెడ్డి
గౌ॥ శ్రీమతి పనబాక లక్ష్మి
గౌ॥ శ్రీ ఎ. ప్రభాకర రెడ్డి
KRISHNAPATNAM PORT COMPANY LTD.
Nellore, AP, India
EPC contractor
NAVAYUGA
Navayuga Engineering Company Ltd.
ENGINEERING A NEW ERA
కృష్ణపట్నం ఓడరేవు : భారతావనిలో అతిపెద్ద ఓడరేవుగా స్థానం సంపాదించుకుంటుంది
1259, లక్ష్మి టవర్స్, రోడ్ నెం. 36, జూబ్లీహిల్స్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, ఇండియా. www.krishnapatnamport.com

వారఫలాలు

తేది 19-7-2008 నుంచి 25-7-2008 వరకు కర్కాటకంలో రవి, శుక్ర; కేతువులు; మిథున, కర్కాటకంలో బుధుడు; సింహంలో కుజ, శనులు; ధనస్సులో గురువు; మకరంలో రాహువు; మకర, కుంభ, మీనాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

శుభ ముహూర్తాలు లేవు.

జులై తిథులు
ఆషాడ బహుళ

19	శని	పాడ్యమి	మ.2.34గం.ల.వ
20	ఆది	విదియ	మ.3.26గం.ల.వ
21	సోమ	తదియ	సా.3.51గం.ల.వ
22	మంగళ	చవితి	సా.3.50గం.ల.వ
23	బుధ	పంచమి	మ.3.20గం.ల.వ
24	గురు	షష్ఠి	మ.2.21గం.ల.వ
25	శుక్ర	సప్తమి	మ.12.54గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పాగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

మానసిక అశాంతి విసుగు, కోపం, అలసట వుంటుంది. కళత్ర సుఖం చక్కగా వుంటుంది. సోదరుల మూలంగా ధనాదాయం లేదా ఖర్చులు. సోదరులతో గొడవలు తగ్గించుకోవాలి. సంతాన మూలంగా సంతోష ప్రాప్తి. స్పెక్యులేషన్ అవకాశాలు తక్కువ. సరియైన ఆలోచనలు లోపిస్తాయి. వ్యాపారులకు రానిబాకీలు వసూలవుతాయి. సేవకుల తోడ్పాటు చక్కగా వుంటుంది. గృహిణులకు సమస్యలు. విద్యార్థులకు చదువు చక్కగా సాగదు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

సంతాన మూలక సుఖం. హృదయకోశ బాధలుండవచ్చు. సుఖలోపం వుండవచ్చు. కుటుంబసభ్యులతో సమస్యలుండవచ్చు. ధన విషయంలో లోపం వుండదు. అప్పులు తీర్చడానికి పథకాలు వేస్తారు. సోదరుల సాయం అందుతుంది. ఆధ్యాత్మిక చింత అధికమవుతుంది. మిత్రులు సాయమందిస్తారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. వ్యాపారులు రానిబాకీలు వసూలు చేసుకొంటారు. పనివారితో జాగ్రత్తగా నడుచుకోవాలి.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

తెలివిగా ప్రవర్తించి సమస్యలకు దూరమవుతారు. దూరదుగా అన్ని పనులు సాధించుకొంటారు. ఓర్పు విజయాన్నిస్తుంది. దూర ప్రయాణావకాశాలున్నాయి. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. ఎదురుచూడని ధనప్రాప్తి. స్పెక్యులేషన్ పనికిరాదు. సోదర సంబంధం చక్కగా వుంటుంది. తల్లి ఆరోగ్యం సాధారణం. ప్రభుత్వ పనులు జరుగుతాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయులకు మంచి కాలం.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

అనారోగ్య బాధలధికం. ధనాదాయం చక్కగా వుంటుంది. పట్టిందంతా బంగారంగా లాభకరంగా ముగుస్తుంది. వృత్తిలో ఉత్సాహం కానవస్తుంది. గృహ సంబంధ కార్యాల్లో పాలుపంచుకొంటారు. ఆస్తి సంబంధిత విషయాల్లో నెమ్మది, నిదానం అవసరం. రాజకీయులు ఉత్సాహంగా కానవస్తారు. కోరుకొన్న రీతిలో పనులు జరుగుతాయి. వ్యాపారులు పోటీలనెదుర్కొని లాభలనార్జిస్తారు. వృత్తిపరులు, కళాకారులకు మంచి సమయం.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

తలనొప్పి, తలకు గాయం తగిలే అవకాశం కలదు. సోదరుల మూలంగా ఖర్చులుంటాయి. మిత్రుల మూలంగా ఆదాయప్రాప్తి. సంతాన మూలకంగా ఆనందప్రాప్తి. ఆస్తి లావాదేవీల్లో జాగ్రత్తగా మెలగాలి. కళత్ర సంబంధం కొంత ఇబ్బంది పడుతుంది. ఎదురుచూచిన ధనాదాయం ఉంటుంది. వాహన మూలంగా ఖర్చులుంటాయి. వ్యాపారులు పోటీలనెదుర్కొంటారు. పనివాళ్ల తోడ్పాటు బాగా వుంటుంది.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

వాహనాలు, గృహాలకు సంబంధించిన ఖర్చులుంటాయి. అప్పుల బాధ ఒక కొలిక్కి వస్తుంది. ధనాదాయం సాధారణం, ప్రయత్నాలు చాలా వరకు విజయవంతమవుతాయి. కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలు పంచుకొంటారు. సోదరుల సాయం అందుతుంది. కన్నెపిల్లలకు దీర్ఘదర్శిత్వం మంచిది. వ్యాపారులకు, ఖాతాదారుల మూలంగా లాభప్రాప్తి. భాగస్వాములు చక్కగా తోడ్పడుతారు. వృత్తిపరులు, కళాకారులు బాగా రాణిస్తారు.



తుల
(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

వృత్తిలో అసాధారణ కార్యాలు, ఇబ్బందులు వుండినా, అన్నీ లాభకరంగా ముగుస్తాయి. సంపాదించిందంతా అయిపోతూ వుంటుంది. కొంత వెనుకబాటు స్థితి తగ్గుముఖం పడుతుంది. కొంత వెనుకబాటు అవకాశాలున్నాయి. కళత్రంతో, కళత్ర సంబంధీకులతో చిన్న చిన్న వాగ్వివాదాలుండవచ్చు. సాధారణంగా నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాలు సాధకాలవుతాయి. వ్యాపారులకు పాతబాకీలు వసూలవుతాయి.



వృశ్చికం
(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మాతృ సంబంధీకులతో వుంటూవచ్చిన సమస్యలు కొలగుతాయి. శరీరారోగ్య విషయంలో శ్రద్ధ మంచిది. సోదరులతో వాగ్వివాదాలు వద్దు. తల్లి ఆరోగ్యం ఆందోళనకరం. విజాతీయుల సంబంధం వల్ల మంచి లాభాలుంటాయి. భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన పెంచుకోవాలి. రాజకీయులు మిక్కిలి ఉత్సాహంతో కానవస్తారు. దూరప్రయాణాలు లాభకరంగా ముగుస్తాయి. వ్యాపార లావాదేవీలు సుముఖంగా నడుస్తాయి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం)

ఆరోగ్య విషయంలో అతిజాగ్రత్త అవసరం. పొత్తి కడుపుకు సంబంధించిన సమస్యలుంటాయి. ఇతరుల వల్ల మోసపోయే అవకాశాలున్నాయి. డబ్బు విషయంలో కొంత మెలకువ అవసరం. భర్త సంబంధీకుల ద్వారా ధనాదాయం. రాజకీయులకు చాలా వరకు మంచి కాలమనే చెప్పాలి. వ్యాపారులు ఎట్టి పరిస్థితుల్లో ఎవరినీ నమ్మవద్దు. భాగస్వాములతో మంచిగా మెలకువగా వుండండి. వృత్తిపరులు ఉత్సాహంగా కానరారు.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

భార్యాభర్తల సంబంధం గొడవలుగా వుంటుంది. వాదాలకు దిగవద్దు. శని, కుజులకు శాంతి చేసుకోవాలి. నూతన ఆలోచనలతో ధనాదాయ మార్గాన్ని విస్తృత పరుస్తారు. సంతాన మూలంగా ఆనందప్రాప్తి. సోదరుల వల్ల ఇబ్బందులుండవచ్చు. అనవసరపు కోపతాపాలు చోటుచేసుకొంటాయి. అపవాదుకు గురవుతారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలి. వ్యాపారులు క్రొత్త క్రొత్త పథకాలతో వ్యాపార విస్తరణ చేస్తారు.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

సంతాన మూలక సాయం, ఆనందం లభిస్తుంది. కళత్ర అనారోగ్యం బాధాకరం. కుటుంబసభ్యులతో చిన్న చిన్న కలతలుండవచ్చు. సమయోచితంగా ప్రవర్తించి అన్ని విషయాలు సంగమం చేస్తారు. మాతృ సంబంధీకులతో అనవసరపు చర్చకు దిగవద్దు. సోదరుల సాయం అందుతుంది. వాహన ప్రమాదావకాశాలు. బంధుమిత్రుల వల్ల ఏదో విధమైన అసంతృప్తి వుండవచ్చు. ఉద్యోగుల సామర్థ్యం బయటపడుతుంది.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కుటుంబంలో సుఖసంతోషాలు తాండవిస్తాయి. అయినా కొంత శ్రమ, ఒత్తిడి వుండవచ్చు. పదిమందిలో మీ ఘనత ప్రస్ఫుటమవుతుంది. ఖర్చులు చేతినికరుస్తాయి. సంతాన ఆరోగ్య తృప్తికరంగా వుంటుంది. చిరాకు, కోపం తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయండి. ప్రభుత్వాధికారులతో సంబంధాలు చక్కగా వుంటాయి. పుణ్యక్షేత్ర దర్శనం చేసుకొంటారు. వ్యాపారంలో పోటీలను ఎదుర్కొంటారు. బాకీలు సులువుగా వసూలవుతాయి.

వాస్తు 'సూక్త' హర్షం, కనక వర్షం!

త్రిపురాంతకం శ్రీధర్‌శర్మ చెన్నై

* వాస్తు 'సూక్త నిదానం' వల్ల లక్ష్మీకటాక్షమని చెబుతుంటారు. వివరంగా తెలియజేయండి.

బ్రహ్మ నాభి, ప్రథమార్ధ, అంత్యార్ధ, హర్షకోణ విధి, ఆదిగా గల వాస్తు పవిత్రాంశాలను 'వాస్తు సూక్త నిదానం' అని అగస్త్య వాస్తు నిర్వచనం. ఇవన్నీ సక్రమంగా పాటించే గృహంలో లక్ష్మీదేవి నివాసం వుంటుందని అగస్త్య, విశ్వామిత్ర, భృగువాస్తులు సుస్పష్టంగా ప్రకటించాయి.

డా॥ప్రభాకర్ హేగ్డే బెంగుళూరు

* కొత్త ఇంటిలో ఈశాన్యం పెరిగింది. పలు గ్రంథాలు చదివాక ఈ విధానాన్ని పాటించాను.

గృహ నిర్మాణం ఈశాన్యం పెంపు ఆత్మహత్యా సదృశ్యం. ఉన్న సిరి సంపదలు కూడా వెళ్లిపోతాయి. స్థలం ప్రహరీ స్థాయిలో పెంచాలే తప్ప, నిర్మాణంలో ఈశాన్యం పెరగడం తప్పిదం.

డా॥నిదిశాన్ గుప్త హైదరాబాద్

* వ్యాపారంలో ఆర్థికవృద్ధికి మీరిచ్చే సూచనల ప్రకారం నిర్మాణం చేయాలని వుంది.

మీ పుట్టిన తేదీ ప్రకారం మీకు దక్షిణ గృహం, తూర్పు వ్యాపార సంస్థలు లాభిస్తాయి. తూర్పు ఆగ్నేయం పిల్లింగ్, నైరుతి బీరువాలు, దక్షిణం దేవతామూర్తులు, ఈశాన్య ప్రవేశం వంటి వాస్తు నిర్దేశాలను పాటిస్తూ, పంచముఖి రుద్రాక్ష ధారణ చేయండి.

ఇ.అంజలీదేవి విజయవాడ

* ఆయన, నేను ఉద్యోగస్తులం. ఇద్దరు పిల్లలు. ఇల్లు వాస్తు ప్రకారం నిర్మించాము. పొదుపు అస్సలు లేదు.

ఉత్తరం వాయువ్య ద్వారం, హాల్లోని నైరుతి ద్వారం తీసివేయండి. ఉత్తరవాయువ్యం సెల్లార్, తూర్పు వైపుకు జరపండి. కుబేర 'శత్రుస్థితి' వెలికి యంత్రప్రతిష్ఠ చేయండి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్ట్, నెల్లూరు - 4.

పి.వేణుగోపాలరెడ్డి నాయుడుపేట

* ఈశాన్యం దేవుడు, ఆగ్నేయం వంట, నైరుతి పడక అన్నీ వున్నాయి. ఆదాయం వెనక్కు పోతోంది.

వాస్తు ప్రాథమిక సూత్రాలతో బాటు పంచస్థాన సంరక్షణా మార్గ దర్శకాలు పాటిస్తే సమస్యలు ఉత్పన్నం కావు.

వెంగళరెడ్డి ధర్మవరం పెనుగొండ

* వాస్తు జ్యోతిష్యాస్త్రాలతో పూజలు గుప్త నిధుల్ని గుర్తిస్తాయా?

శక్తి, భైరవ, కాళగి వంటి క్షుద్ర మంత్రోపాసన పూజల వల్ల 'గుప్త నిధుల్ని' గుర్తించడం అసంభవం. అలా ఎవరైనా మిమ్మల్ని నమ్మిస్తే వాళ్లు దొంగ బాబాల క్రిందే లెక్క

డా॥కృష్ణారెడ్డి కర్నూలు

* ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే ఏయే వాస్తు పద్ధతులు పాటించాలి?

దిక్ కోణవేధలు, ఉత్తర దిశాభ్రంశాలు లేకుండా తూర్పు, ఉత్తరార్ధాల్లో 'జలస్థాన' ఏర్పాట్లు, యంత్రప్రతిష్ఠలు, ఆర్థిక పరిస్థితుల్ని తప్పక మెరుగుపరుస్తాయి.

అనసూయ వీవెన సూళ్లూరుపేట

* వాస్తు మార్పులు, నవరత్న ధారణ తర్వాత పరిస్థితి చాలా బాగుంది. అయితే పొరబాటు జరిగింది.

భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేయండి. మీరు పచ్చ, ముత్యం మాత్రమే ధరించాలి. నవరత్నాంగుళీయం వల్ల అరిష్టమే తప్ప అదృష్టం రాదు.

కె.ఇందూధర్‌రెడ్డి నెల్లూరు

* మూడు ఇళ్లు ముప్పై సమస్యలు మావి. పైకి ధనవంతులమే. దయచేసి సలహాయివ్వండి.

ప్లానులు, వ్యూ ఫోటోలు చూశా. సెప్టిక్ ట్యాంకులు దిక్కుల మూలలో వుండి, అగాధాలై, దిక్కుతనాలు వీర్యద్దాయి. వాటిని నిర్మూలించి, ఉచ్చస్థానాల్లో వాటిని నిర్మించమొక్కటే మార్గం.

కవిత

ఎన్ని "కల్ల" మాటలో?

ఎన్ని"కల్ల"జోరు ఎంతెంతో హోరెత్తె
ఎన్ని"కల్ల" మాటల లెదుగుచుండె
ప్రభుతనేలు వారి పలుకు తీయనిదాయె
ప్రజల మేలు జేయు పథక మెదిగె

రాయితీలు నడిచె రాచ బాటలలోన
ఉచిత విద్యుతిపుడు ఊపిరందె
రేపు చుండె నాశ రెండు రూపాయల
బియ్యముదుటున నిల బీద బ్రతుక

పావలాకె ఋణము ప్రభుత గూర్చెనుగదా!
ఇళ్ల పట్టలన్ని కళ్ల చూపె
సాగునీటి వసతి వేగవేగమె సాగ
రైతులందరికిల భీతి తొలగె

పరుల దొసగులన్ని పద్ధతిగను తిట్టి
తమదు ఘనత లెల్ల తొప్పుటేసి
ప్రజల ప్రభుత యిటుల పాలించెననుచును
ఓట్ల బ్యాంకు దోచ ఫీట్లు చేసె

స్వేచ్ఛకోరి పోరి యిచ్ఛనాంగ్లేయుల
తరిమినట్టి ఘనులు ధరణిలేరు
వారి పేరు చెప్పి వాటాల వారిగా
కోట్లు కొల్లగొట్టు కుమతులిపుడు

ఎవ్వరైన నేమి ఏ పార్టీ అయితేమి
ప్రజల మేలు దారి పట్టనపుడు
ప్రశ్నదారినెట్టి ప్రజలెబుద్ధిని చెప్పు
వాస్తవమ్ము గంటి వసుధ మునుపె.

– టి.కృష్ణమాచారి, MA., నెల్లూరు.

ఎమ్మెల్యే అండతో నెల్లూరు చెరువును ఆక్రమింపచేస్తున్నారు!

రాజకీయ రంగు, అధికార పార్టీ నాయకుల అండదండలుంటే ఎంతటి వనినైనా చేయవచ్చునని నిరూపించాడు ఈ కార్పొరేటర్ భర్త. నెల్లూరు నగరం ఇటీవల కాలంలో బాగా విస్తరిస్తుంది. ఈ క్రమంలో నగరంలోని స్థలాలు, ఇళ్ళకు మంచి గిరాకీ ఏర్పడింది. ఎక్కడ ఖాళీ స్థలాలు కనిపించినా క్షణాల్లో అవి కబ్జా అవుతున్నాయి. ప్రయివేట్, ప్రభుత్వ స్థలాలు అన్న తేడా లేకుండా అన్నింటిని ఆక్రమించి, అనంతరం ఇతరులకు విక్రయించి, కోట్ల రూపాయలు గడిస్తున్న సంఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. నగరంలో విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి దర్జాగా విక్రయాలు జరిగిపోతున్నా మునిసిపల్ కార్పొరేషన్, రెవిన్యూ అధికారులు ఏ మాత్రం వీటిని అడ్డుకోవడానికి గాని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం గాని చేయడం లేదు. ఎవరైనా పేదవారు నివసించేందుకు ప్రభుత్వ స్థలంలో పూరిగుడిసె వేసుకుంటే మాత్రం అర్ధరాత్రి అపరాత్రి అధికారులు తీసుకెళ్లి కూలదోయిస్తుంటారు రెవిన్యూ అధికారులు. అధికార పార్టీకి చెందిన నాయకుల వత్తిడి, రాజకీయ జోక్యం వుందని తెలిస్తే చాలు అధికారులు ఆ ఛాయల వైపు కన్నెత్తి కూడా చూడరు.

తాజాగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఏర్పాటు కోసం పనులు జరుగుతున్న ప్రాంతంలో ఆక్రమణలు జరిగి కట్టడాలు కూడా వెలుస్తున్నాయి. 31వ డివిజన్ పరిధిలోకి వచ్చే నెల్లూరు చెరువు సమీపంలో కార్పొరేటర్ షాలిని భర్త బర్నాబాస్ కొంత భాగాన్ని ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నాడు. మరికొంత మంది నగర ఎమ్మెల్యే అండదండలతో వెంగళరావునగర్ సమీపంలో చెరువు భాగాన్ని కొంత ఆక్రమించి కట్టడాలు సైతం చేపడుతున్నారు. సమ్మర్ స్టోరేజ్ మాటున సాగుతున్న ఈ ఆక్రమణల వ్యవహారం నీటిపారుదలశాఖ, రెవిన్యూ శాఖ అధికారులకు తెలుసు, అయినా కూడా ఈ ఆక్రమణల జోలికి వెళ్లడం లేదు. నగరంలోని వివిధ ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. వీరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న కనీస ఆలోచన కూడా చేయకుండా ఎమ్మెల్యే తన అనుచర వర్గానికి ప్రభుత్వ స్థలాల కబ్జాకు పురమాయించడం ఎంతవరకు సమంజసమనే చర్చ ప్రస్తుతం నగరంలో జరుగుతుంది. చేతిలో అధికారం వుందన్న ధీమాతో కార్పొరేటర్ భర్త, ఎమ్మెల్యే అనుచరులు భూకబ్జాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. 31వ డివిజన్ పరిధిలోని సారాయి అంగడి సెంటర్ లోతట్టు ప్రాంతంలో ఆక్రమణలు చూసి స్థానిక ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. కొంత భాగం చెరువు ఎండిపోవడం ఆసరా చేసుకున్న కార్పొరేటర్ భర్త దాదాపు రెండు ఎకరాల వరకు ఆక్రమించడంతో పాటు ప్రక్కన గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వారిని కూడా ఖాళీ చేయించి వాటిని కూడా ఆక్రమించుకున్నాడు. స్థానికులు ఆక్రమణల గురించి ప్రశ్నిస్తే ఇందిరమ్మ గృహాలు నిర్మించేందుకు ఎమ్మెల్యే ఈ స్థలం అవసరమని కోరినట్లు ప్రజల్ని నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కొంతమంది చెప్పారు. ఇదిలా వుండగా నగరంలోని కొంతమంది జర్నలిస్టులకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

జర్నలిస్టులకు ఈ ఇళ్ల స్థలాలను ప్రభుత్వపరంగా కేటాయిస్తున్నారనుకుంటే పొరపాటు. ఎమ్మెల్యే సూదించిన కొంత మంది జర్నలిస్టులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని తహశీల్దార్‌కు ఆదేశాలు కూడా జారీ అయినట్లు సమాచారం. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు, జిల్లాకలెక్టర్ స్పందించి నెల్లూరు చెరువు ఆక్రమణలకు గురికాకుండా గట్టి చర్యలు చేపట్టాల్సిన అవసరం వుంది.



నెల్లూరు పాదలకూరు రోడ్డు దిగువనున్న శ్మశానవాటికకు పోయే దారిని కూడా దురాక్రమించి ప్రహరీగోడ కట్టేసిన ఎమ్మెల్యే అనుచరుడు బర్నా బాస్.



చెరువు గట్టును ఆక్రమించి ఎస్టేటు మాదిరి ద్వారాలు పెట్టుకున్న దృశ్యమిది.



సంస్కృతి

మా ఇంటి దివ్యజ్యోతి, మా ఆత్మబంధువు,
పేద ప్రజల జీవనజ్యోతి, ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

కె.వి.ఆర్.

కలవకూరి వెంకటరెడ్డి గారి

33వ వర్ధంతి

(20.07.2008తేది)

సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కె.వి.ఆర్. బ్రదర్స్ & సన్స్

కీ॥శే॥ కలవకూరు వెంకటరెడ్డి గారు

త్రిషకు పచ్చబొట్లు పిచ్చి



అక్కినేని నాగార్జున సరసన కింగ్ చిత్రంలో నటిస్తూ త్రిష బిజీగా వుంది. కన్నడంలో పునీత్ రాజ్‌కుమార్ సరసన నటించమని కోరినా వీలు కాదంటే. ఇదిట్లా వుంటే త్రిషకు ఈ మధ్య 'టాటూ' (పచ్చబొట్లు) పిచ్చి పట్టింది. గతంలో తన మెడ క్రింది భాగంలో చేప బొమ్మను పచ్చబొట్టుగా వేయించుకొంది. ఆమె లో నెక్ జాకెట్ వేసుకున్నపుడది స్పష్టంగా కనిపించేది. చేపబొమ్మ పచ్చబొట్టుగా పొడిపించుకోవడం వల్ల బాగా సంపద కలసి వస్తుందని ఆమె నమ్మకమట. ఆ బొట్టును వేయించుకోవడానికి ఆమెకు మూడు గంటలు పట్టిందట. కొత్తగా త్రిష మరో పచ్చబొట్టును ఎడం చేతిపై వేయించుకుంది. ఈ విషయాన్ని ఈ మధ్య జరిగిన ఫ్యాషన్ షోలో అందరూ గమనించారు. ఏమిటి ఈ పచ్చబొట్ల పిచ్చని త్రిషను అడిగితే అంత వివరంగా చెప్పలేనుగానీ ఇష్టమని చెప్పుకొచ్చింది.



నమితపై సెన్సార్ ప్రేమ

తన అందచందాలతో యువ తను మత్తెక్కిస్తున్న నమిత చిత్రాలు సెన్సారును ఇట్టే దాటుకొంటూ వచ్చేస్తున్నాయి. ఆమె అందాలను తెరపై నిండుగా ఆస్వాదించే 'పెద్ద పెద్ద' అభిమానులు సెన్సార్ ఆఫీసుపై ఒత్తిడి తీసుకొస్తుండటంతో ఆమె నటించిన హాట్ హాట్ సీన్లకు కత్తెర పడటం లేదు. అందుకే ఆమె అందాలను హాయిగా అందరూ వీక్షించగలుగుతున్నారు. నియమ నిబంధనలు ఎవరికైనా ఒకటే అయినపుడు ఇలా కొందరికి మినహాయింపులు ఇవ్వడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఇటీవల నమిత నటించిన తాజా చిత్రం విడుదలై ప్రేక్షకులను రెచ్చిపోయేలా చేసింది. ఆమె నటించిన శృంగార సన్నివేశాలను చూసి మతిపోయిన ప్రేక్షకులకు తాము సెన్సార్‌చేసిన చిత్రమే చూస్తున్నామా అనే సందేహం కలిగిందట. నమిత చిత్రాలపై సెన్సార్ అధికారుల ప్రేమను నిరసిస్తూ మహిళా సంఘాలు కూడా చెన్నైలో పెద్ద ప్రదర్శన చేయడం చర్చనీయాంశమయ్యింది.

నేనెందుకు నచ్చలేదో ?



హ్యాపీడేస్ చిత్రంతో యువకరాన్ని ఇట్టే ఆకర్షించిన హీరోయిన్ తమన్నా ఈచిత్రం విజయం తర్వాత తెలుగు చిత్రాల్లో అవకాశాలు బాగా రాబట్టింది. కానీ అదేంటో... తమన్నాడు ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. కాళిదాసు లాంటి సినిమాల్లో అవకాశం అందుకున్నా.. వాటివల్ల ఆమెకు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఈ విషయమై మాట్లాడుతూ సినిమా హిట్టయితే మా కొచ్చే గుర్తింపేమీ వుండదు. అదే సరిగా ఆడకపోతే హీరోయిన్ మైనస్ అంటారు. కానీ ప్రతి సినిమారు తాను ఒకేలా కష్టపడతానంది. తెలుగులో అవకాశాలు లేకపోయినా తమిళంలో తమన్నా ఫుల్ బిజీ.

అల్లాటప్పా సినిమాలు చేయను



ఉత్తమ నటిగా జాతీయ అవార్డు పొందిన హీరోయిన్ ప్రియమణి బిజీగా వుంది. ప్రస్తుతం ఆమె చేతినిండా తమిళ చిత్రాలున్నాయి. అవార్డు తెచ్చిన ఆనందం ఆమెను ఇంకా వీడలేదు. ఈ అవార్డుతో ఆమెకు బాలీవుడ్ ఆఫర్ కూడా తలుపు తట్టిందట. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ బాలీవుడ్ ఆఫర్ వచ్చిన మాట నిజమే. ఇప్పుడు నా దృష్టంతా తెలుగు, తమిళ చిత్రాలపైనే. వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఒప్పుకోకుండా నాకు పేరు తెచ్చిపెట్టే పాత్రల్నే ఎంపిక చేసుకుంటున్నా. జాతీయ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. ఇకపై ప్రాధాన్యత గల పాత్రల్లో నేను కనిపిస్తా అని చెబుతున్న ప్రియమణి ఇంటి ముందు తమిళ నిర్మాతలు 'క్యూ' కడుతున్నారు.

ప్రేమా లేదు దోమా లేదు



ముంబాయి ఫేం విద్యాబాలన్ ఈ మధ్య వార్తల్లో వ్యక్తయ్యింది. ఇటీవలే ఆమె ఫిలింఫేర్ కవర్ పేజీ మీద ముచ్చటగా మూడోసారి దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యాబాలన్ ఊహించని స్థాయిలో మీడియాపై కొంత కోపాన్ని ప్రదర్శించింది. ఇన్నాళ్లూ అర్థంలేని ఆరోపణలు చేస్తుంటే ఊరుకొన్నాను. ఇది సబబు కాదు. ప్రేమలో పడ్డాననీ, ఇంకా ఏవేవో రాస్తూ నన్ను వార్తల్లోకి ఎక్కిస్తున్నారు. నా అసంతృప్తిని, ఆవేశాన్ని నెట్, బ్లాగ్‌ల ద్వారా అందరికీ తెలియ చేస్తానంటుంది విద్యాబాలన్. తెలుగు హీరో అల్లు అర్జున్ ఆమె పట్ల తన ప్రేమను వ్యక్తం చేసిన విషయం విద్యాబాలన్‌కు తెలియదని నమ్ముదామా?

బ్రహ్మానందం డ్రామా కంపెనీని చూడలేం!



నవరసాల్లో కష్టమైన హాస్యాన్ని ఒలికించడం కాస్త కష్టమే. శ్రీరామచంద్రులు ఫిలిమ్స్ పతాకంపై తయారైన బ్రహ్మానందం డ్రామా కంపెనీ చిత్రంలో హాస్యం, అపహాస్యమై సినిమా చూస్తున్న ప్రేక్షకుల తల బొప్పికట్టిపోతుంది. కొత్త దర్శకుడు ఐ.శ్రీకాంత్ ఈ చిత్రం కోసం వ్రాసుకొన్న స్క్రిప్టే పరమ చెత్తగా వుంది. హాస్యమంటే బూతు మాటలని ఈ దర్శకుని భావనేమో; సినిమాలో మస్తుగా బూతు మాటలు, సన్నివేశాలు దొర్లించారు. ఈ సినిమా చాలావరకు బ్యాంకాక్‌లో చిత్రీకరించినా ఆ నగరంలోని సుందర ప్రదేశాలను కెమెరామెన్ బాబు సరిగ్గా చూపలేకపోయాడు. దర్శకునికి కనీస లోకజ్ఞానం కూడా లేనట్లుంది. చిత్రంలో కామెడీ విలన్ షేర్ ఖాన్‌కు అజా(ప్రార్థనకు పిలుపు) వినపడగానే నమాజ్‌కు సిద్ధమైపోతుంటాడు. ఇది శుద్ధ తప్పు చిత్రీకరణ. అజాకు, నమాజ్‌కు కొంత సమయముంటుంది. నటీనటులను ఉపయోగించుకోవడం కూడా దర్శకునికి చేతకాలేదు. బ్రహ్మానందం, ఆలీ, రఘుబాబు, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రాంజగన్, జీవా, రవిబాబులను కామెడీకి ఉపయోగించుకోవడం చేతకాలేదు. ఒకచోట పాత చిత్రాల పాటల సమాహారంగా రూపుదిద్దుకొన్న పాటను సరిగ్గా తీయలేక పోయాడు.

రమేష్ - గోపి వ్రాసిన మాటల్లో చిత్తకార్తి.... కుక్కలొస్తాయని, హీరోయిన్ వుంటే గిలకాలనిపిస్తుంది, బలవంతం చేయకూడదు... నైస్‌గా లైన్‌లో పెట్టాలి మాటలు కుటుంబ సమేతంగా చిత్రానికి వెళ్లిన వారికి ఇబ్బంది కల్గిస్తాయి. సమీక్షలో విశ్లేషించలేని హద్దుదాటిన కొన్ని డైలాగులు ఈ చిత్రంలో వున్నాయి. మరి సెన్సార్ బోర్డు సభ్యులు చెవుల్లో ఏం పెట్టుకొని ఈ చిత్రాన్ని చూసానన్న సందేహం కలగక మానదు. తొలి పరిచయమైనా సాయి కార్తీక్ సంగీతం కూర్చిన పాటలు ఎదలో వీణ, మెల్ల మెల్లగా బాగున్నాయి. పాటలను రెండు, మూడు సార్లు వింటే కొన్ని హిట్ చిత్రాల బాణీలను సాయికార్తీక్ తెలివిగా తస్కరించిన వైనం బోధపడుతుంది. పేషెంట్ మాదిరుండే హాస్యనటుడు ఏవిఎస్ ఆదవాళ్లను చూస్తే చొంగకారుస్తూ వుండడం అంత నప్పలేదు. కొన్ని చోట్ల ఎడిటర్ నాగిరెడ్డి గందరగోళపరిచే విధంగా కొన్ని సన్నివేశాలు కనపడతాయి. మొత్తం మీద బ్రహ్మానందం డ్రామా కంపెనీ సినిమా మాదిరి కాకుండా అప్పుడే నాటకం నేర్చుకొని వేసే తొలి ప్రదర్శనలా వుంది.

ఇక చిత్ర కథలోనికి వెళ్తే డ్రామా కంపెనీ నిర్వాహకుడు ఆనందం (బ్రహ్మానందం), అనాథలు వాసు (శివాజీ), శీను(రవికృష్ణ)లను చేరదీసి స్టేజి ప్రోగ్రామ్‌లు ఇస్తుంటాడు. వాసు, శీను గడుగ్గాయిలు కావడంతో ఈ డ్రామా కంపెనీలో పని చేసే హీరోయిన్లు జంప్ అయిపోతుంటారు. సోని (సమీక్ష) ఇదే విధంగా జంప్ అయిపోతుంది. ఈ సమయంలోనే బ్యాంకాక్‌లో నెల రోజుల కార్యక్రమానికి మన్మధరావు(ఏవిఎస్), బ్రహ్మానందం డ్రామా కంపెనీని బుక్ చేస్తాడు. బ్యాంకాక్ వీధుల్లో శీను, వాసు తారట్లాడుతుండగా హీరోయిన్ గ్యాంగ్ సభ్యులు రాంజగన్, రవిబాబు వీరిని

అల్లూరు రహీం

స్మగ్లర్లుగా తలచి హీరోయిన్ సూట్‌కేస్ అందజేస్తారు. శీను హీరోయిన్ వేటలో వుండగా అతని కారు క్రింద పడను పోయిన అర్జున (కమలినీ ముఖర్జీ) బ్రహ్మానందం డ్రామా కంపెనీలో నటించను ముందుకొస్తుంది. ఈమె సూసైడ్ డిసార్డర్ అనే మానసిక రుగ్మతతో బాధపడుతుంటుంది. అర్జునపై, శీను ప్రేమ పెంచుకొని దాన్ని వెల్లడించే సమయంలో ఆమె తనకు పెళ్లయ్యిందని, తన భర్త మహేంద్ర వర్మగా పేర్కొంటుంది. మహేంద్ర వర్మతో వెళ్లిపోయిన అర్జున చనిపోయిందని, దానికి బ్రహ్మానందం డ్రామా కంపెనీనే బాధ్యత వహించాలని బ్యాంకాక్ పోలీస్ అధికారి (శివాజీరాజా) వీరిని అరెస్ట్ చేస్తాడు. పోలీసుల నుంచి నాటకీయ ఫక్కీలో తప్పించుకొన్న ఆనందం, శీను, వాసులకు ఒకసారి అర్జున రోడ్డుపై కనపడుతుంది. హీరోయిన్ సూటుకేసు అందించిన డాన్ (జీవా) గ్యాంగ్, అనవసరంగా వీరివల్ల దెబ్బలుతిన్న గురూజీ(ధర్మవరపు సుబ్రహ్మణ్యం) గ్యాంగ్‌లు బ్రహ్మానందం డ్రామా కంపెనీ సభ్యుల వెనుకబడడంతో వారు వుక్కిరి బిక్కిరి అవుతారు. చివరకు అన్ని అపవాదులను తప్పించుకోవడంతోపాటు అర్జునను శీను దక్కించుకోవడంతో చిత్రం పరిసమాప్తమవుతుంది.

డాక్టర్ బ్రహ్మానందం కామెడీని బాగా పండిస్తారు. ఈ చిత్రంలో ఆయన్ను సరిగ్గా వాడుకోవడం దర్శకుని చేతకాలేదు. శివాజీ, రవికృష్ణల నటన అంతంత మాత్రమే. హీరోయిన్ కమలినీ ముఖర్జీ ఆకర్షణీయంగా లేదు. రెండు రీళ్లలో కనపడే సమీక్ష పరవాలేదు. మొత్తం మీద ప్రేక్షకులు మెచ్చని రీతిలో బ్రహ్మానందం డ్రామా కంపెనీ చిత్రాన్ని తీసి నిర్మాతలు కేశవరావు, కిషోర్ నెత్తిన ముసుగేసుకొన్నారు.

చరిత్రలో కృష్ణపట్నానికి గొప్ప స్థానం!

నెల్లూరు జిల్లాలో ఓడ రేవుల స్థాపన వెనుక నాలుగు వందల ఏళ్ల చరిత్ర వుంది. బ్రిటిష్ దొరల ఈస్ట్ ఇండియా కంపెనీ భారత దేశంలో వ్యాపారం చేయడమే కాక, పరిపాలన పై కూడా పట్టు సాధించడానికి తొలి ప్రయత్నం చేసింది కూడా నెల్లూరు జిల్లాలోనే కావడం ఒక గొప్ప చారిత్రక ఘటన. ఎంతో విలువైన ఈ చారిత్రక సమాచార సేకరణలో ప్రఖ్యాత చరిత్ర పరిశోధకుడు డాక్టర్ సివి.రామచంద్ర రావు కృషి ఎంతో వుంది. వందల సంవత్సరాల నాటి శిలా శాసనాలు, తామ్ర పత్రాలు సేకరించి, వాటిని విశ్లేషించి, చరిత్ర మాటున మరుగున పడిపోయిన సంఘటనలన్నీ వెలుగులోకి తెచ్చారాయన. కృష్ణపట్నం ఓడ రేవు ప్రారంభోత్సవం సందర్భంగా ఆ సువర్ణ ఘట్టాలలో కొన్నింటిని పాఠకులకు అందిస్తున్నాము.

నెల్లూరులో తొలి ఓడ రేవు ప్రయత్నం 1610లో అంటే నాలుగు వందలేళ్ల క్రితం జరిగింది. డచ్ దేశానికి చెందిన కొందరు వ్యాపారులు మొదటగా పులికాట్ సరస్సు సమీపంలో చిన్న ఓడ రేవు నిర్మించుకున్నారు. అంతకు కొద్ది కాలం క్రితం వారు మచలీపట్నం నుంచి తమ వ్యాపారం సాగించేవారు. అయితే ఆనాటికి మచలీపట్నం హైదరాబాద్‌ను పాలించే గోల్కొండ సుల్తానుల ఆధిపత్యంలో వుండేది. సుల్తాన్‌ల ప్రతినిధులు డచ్ వ్యాపారులను పలు రకాల వేధింపులకు గురి చేయడంతో, మరొక సురక్షిత స్థావరం కోసం వెతుకుతూ వచ్చి, పులికాట్ సరస్సు చేరుకున్నారు. అప్పటికి నెల్లూరు జిల్లా విజయనగరం రాజుల పెత్తనంలో వుండేది. ఆనాటి పాలకుడు రెండవ వెంకటపతిరాయలు, డచ్ వ్యాపారులకు ఇక్కడ ఓడ కార్యకలాపాలు నిర్వహించుకొనేందుకు అనుమతి ఇచ్చాడు. ఆంధ్ర దేశంలో తయారయ్యే చేనేత వస్త్రాలు, లుంగీలు, కలిక్లు చీటీలు అనే రకం వస్త్రాలు, చేతి రుమాళ్లు, తివాచీలు వంటి వాటిని కొని, హాలెండ్, పెరు, ఇండోనేషియా, సుమత్రా, మలక్కా తదితర దేశాలకు ఎగుమతి చేయడం వీరి వ్యాపారం. నెల్లూరు జిల్లాలో విస్తారంగా లభించే రాగి, పాదరసం వంటి ఖనిజాలను కూడా కొనేవారు. హైదరాబాద్ ప్రాంతం నుంచి అత్తర్లు తెప్పించేవారు. ఇందుకోసం వీరు ఇక్కడొక భారీ స్థాయి గోడౌన్ నిర్మించారు. దాన్ని ఫ్యాక్టరీ అని పిలిచే వారు. ఆనాటికి దక్షిణ భారత దేశంలో అతి పెద్ద గోడౌన్ ఇది.

అప్పట్లో నెల్లూరు జిల్లాలో మల్లయ్య చెట్టి అనే వ్యాపారి అత్యంత సంపన్నుడిగా పేరు గాంచాడు. డచ్ వారు ఆయన్ను తమ ఏజంట్‌గా నియమించుకున్నారు. తూర్పు తీరం మొత్తంలో ఎక్కడ ఏ విలువైన వస్తువు

నెల్లూరు జిల్లాలో తొలి ఓడరేవు ప్రయత్నం 1610లో అంటే 400 ఏళ్ల క్రితం జరిగింది. పాత రోజుల్లో పులికాట్, దుగరాజ పట్నం ఓడరేవులుగా ప్రసిద్ధి కెక్కాయి. 1640లో వచ్చిన తుఫాను ఈ ఓడరేవులను ధ్వంసం చేసింది.

దొరికినా తెప్పించి, డచ్ వారికి సరఫరా చేసేవాడు మల్లయ్య చెట్టి.

ఈ దశలో 1611లో బ్రిటిష్‌కు చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశం చేసింది. వీరు కూడా మొదట మచలీపట్నంలో స్థావరం నెలకొల్పారు. కానీ కొద్దికాలంలోనే గోల్కొండ సుల్తాన్‌ల నుంచి ఇబ్బందులు వచ్చాయి. దానితో వీరూ పులికాట్ సరస్సు వద్దకు వచ్చారు. కానీ డచ్ వారికి, బ్రిటిష్ దొరలకు పొత్తు కుదరలేదు. ఆ తగవులు కాస్తా యుద్ధంగా మారింది. 1623లో వీరిమధ్య జరిగిన యుద్ధం సామూహిక హత్యాకాండకు దారి తీసింది. దానితో అక్కడ నిలవలేక, 1625లో తమ స్థావరాన్ని దుగరాజ పట్నానికి దగ్గరలోని ఆర్మగం అనే దీవికి మార్చుకున్నారు బ్రిటిష్ దొరలు.

కరణం ఆసరాతో ఓడ రేవు నిర్మాణం

ఆనాటికి దుగరాజపట్నానికి ఆర్మగం అనే కరణం వుండేవాడు. బ్రిటిష్ వారు అతడి సహాయం అర్థించారు. ఆయన వారికి వెంకటగిరి జమీందారులకు చెందిన విశాలమైన భూమి అప్పు చెప్పారు. ఇదొక దీవి వంటి ప్రదేశం. అది బ్రిటిష్ వారికి బాగా నచ్చింది. దానితో వెంకటగిరి జమీందారులకు పలురకాల బహుమతులిచ్చి, ఇక్కడ ఒక కోట కట్టుకోవడానికి, తమ స్వంత నాణాలు ముద్రించుకోవడానికి అనుమతి సంపాదించారు. ఈ విషయంలో తమకు సహాయపడిన దుగరాజపట్నం కరణం ఆర్మగం పేరును తమ ఓడ రేవుకు పెట్టుకున్నారు బ్రిటీషు దొరలు. ఆ తర్వాత వారు అక్కడొక లైట్‌హౌస్ నిర్మించారు. దానికీ ఆ కరణం పేరే పెట్టారు. ఆనాటికి దక్షిణ భారత దేశంలో తొలి లైట్ హౌస్ అది. ఆముదం నూనెతో భారీ దీపం వెలిగించి, సముద్రంలో వెళ్లే ఓడలకు దారి చూపించే వారు.


వలస పాలన ఆర్మగం దీవితోనే ఆరంభం

భారతదేశంలో వ్యాపారం చేయడానికి వచ్చిన బ్రిటీష్ దొరలు, రాజకీయ అధికారం కోసం ప్రయత్నం చేయడం ఆర్మగం కోటతోనే మొదలైనది. ఆ తర్వాత అది దేశవ్యాప్తంగా వలస పాలనకు నాంది పలికింది. ఆ కోణంలో ఆర్మగం ఓడరేవుకు, లైట్ హౌస్‌కు జాతీయ స్థాయిలో చరిత్ర ప్రసిద్ధి వుంది. బ్రిటీష్ వాళ్లు దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఇక్కడొక మింట్ ఏర్పరచి, తమ స్వంత నాణాలు ముద్రించారు. వాటిని పగోడాలు, పణాలు అని పిలిచే వారు. వీరు ముద్రించే ప్రతి నాణం విలువలో ఒకటిన్నర శాతం వెంకటగిరి జమీందారులకు పన్నుగా కట్టేవారు,

ఒక్క తుఫానుతో అంతా తారుమారు

ఆనాటి ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రతినిధి ప్రెసిడెంట్ మాలిక్‌కు ఈ దీవి ఎంతగానో నచ్చింది. మొత్తం తూర్పు తీరంలో ఇది అత్యుత్తమ ఓడ రేవు అని వ్రాసుకొన్నారాయన. కంపెనీ వ్యవహారాలు పరిశీలించడానికి ఇంగ్లాండ్ నుంచి వచ్చిన థామస్ మిల్ కూడా ఆ అభిప్రాయమే వ్యక్తం చేశాడు. అందుకోసమే ఇక్కడ ఓడ రేవుతో పాటు కోట కూడా కట్టించారాయన. అయితే 1640 ప్రాంతంలో వచ్చిన పెను తుఫాను వారి అంచనాలన్నిటినీ తలక్రిందులు చేసింది. ఆ తుఫానులో ఓడ రేవు ధ్వంసమైంది. ఒక్క లైట్ హౌస్ తప్ప

తరువ 14వ పేజీలో



సముద్రంలో నౌకలకు దారి చూపే లైట్ హౌస్.

ముత్తుకూరు యుద్ధంలో మనుమసిద్ధి మరణం

నెల్లూరును ఎందరో రాజులు, చక్రవర్తులు పరిపాలించారు. చోళులు, పాండ్యుల దగ్గర నుంచి కాకతీయులు, గోల్కొండ సుల్తానులు, మొగల్ పాదుషాల వరకు ఎందరెందరో చక్రవర్తుల సామ్రాజ్యాలలో నెల్లూరు జిల్లా ఒక అంతర్భాగంగా వుండింది. అయితే, నెల్లూరు రాజు ఎవరు అంటే టక్కున మనం చెప్పే సమాధానం మనుమసిద్ధి మహారాజు మాత్రమే. అయన హయాంలోనే తిక్కన సోమయాజి మహాభారత రచన చేయడం, నెల్లూరుకు అయన పెట్టిన విక్రమ సింహపురి అనే పేరు ఇప్పటికీ వాడుకలో వుండడం అందుకు కారణం. మనుమసిద్ధి మహారాజు నివసించిన కోట అవశేషాలు, పెద్ద బజారు దగ్గర ఇటీవలి వరకు కన్పించేవి.

మనుమసిద్ధి మహారాజుకు, కృష్ణపట్నం ఓడ రేవుకు ఒక బాదరాయన సంబంధం వుంది. 1250 ప్రాంతంలో, అంటే 800 వందల సంవత్సరాల క్రితం నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధి మహారాజు రాజ్య సరిహద్దు కంచి వరకు విస్తరించింది. ఆనాటికి మనుమసిద్ధి మహారాజు చోళుల ఆధిపత్యంలో వుండేవాడు. సుందర పాండ్యుడు అనే వీరుడు చోళులను అణిచి వేసి, వారి సామ్రాజ్యాన్ని తన హస్తగతం చేసుకున్నాడు. ఆ క్రమంలో వసుంధర పాండ్యుడు అనే పాండ్య రాజు నెల్లూరు మీదకు దండెత్తి వచ్చాడు. 1263లో మొదటగా కంచి పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత నెల్లూరు వరకు దండయాత్ర చేశాడు. అప్పటికి రెండవ మనుమసిద్ధి ఇక్కడి పాలకుడిగా వుండేవాడు. పాండ్యుల దాడిని తిప్పి కొట్టడానికి మనుమసిద్ధి మహారాజు కాకతీయ గణపతి దేముడితో పాటు మహారాష్ట్ర రాజుల సహాయాన్ని కూడా సంపాదించాడు. ఆ రెండు ప్రాంతాల మంచి నెల్లూరుకు సేనలు వచ్చాయి. వారి అండతో ముత్తుకూరు గ్రామం వద్ద వసుంధర పాండ్యుడిని ఎదుర్కొన్నాడు మనుమసిద్ధి. ఇద్దరి మధ్య భీకర పోరాటం నడిచింది. అయితే ఆ యుద్ధంలో ఓడిపోవడంతో పాటు, యుద్ధ భూమిలోనే ప్రాణాలు విడిచాడు మనుమసిద్ధి మహారాజు. ఆయన ఓటమితో నెల్లూరు రాజ్యం మొత్తం పాండ్య చక్రవర్తుల వశమైంది. మనుమసిద్ధి మహారాజుకు అండగా వచ్చిన కాకతీయ సేనలు కృష్ణా నది దాటే వరకు, అంటే ప్రస్తుతం విజయవాడ వరకు తరిమి కొట్టాడు పాండ్యుడు. ఈ యుద్ధంలో విజయాన్ని వసుంధర పాండ్యుడు చాలా గొప్ప సంబరంగా జరుపుకున్నాడు. నెల్లూరు నగరంలో అయనకు వీరాభిషేకం జరిగింది. బంగారు నగలతో తులాభారం తూచారు. ఇక్కడ నుంచి వెనుదిరిగి వెళ్లి పోతూ, మనుమసిద్ధి తమ్ముడిని తన సామంతరాజుగా నియమించాడు. అయితే మనుమసిద్ధి వంశస్తులకు ఆ మాత్రం రాజ్యభోగం కూడా ఎక్కువ కాలం దక్కలేదు. ఆరేళ్లలో, అంటే 1268లో చోళ వంశస్తుడైన మూడవ రాజేంద్రుడు మనుమసిద్ధి సోదరులను తరిమి వేసి, నెల్లూరు సింహాసనాన్ని తన వైవసం చేసుకున్నాడు. ఏ కారణం వల్లనో తెలియదు కానీ, ఆ రాజు కృష్ణపట్నం, పట్టణం ఓడరేవు ప్రాంతాలలో సంచరించాడు. ఈ రెండు గ్రామాలతో పాటు, కృష్ణపట్నానికి దగ్గరగా వున్న వుంబలూరుపాడు గ్రామంలో కూడా మూడవ రాజేంద్రుడి శాసనాలు లభించాయి.



కృష్ణపట్నం ఓడరేవులో అత్యాధునిక నిర్మాణాలు.

చరిత్రలో కృష్ణపట్నం

13వ పేజీ కొరవ

మరే కట్టడమూ మిగలలేదు. ఆ నష్టం చూసి బ్రిటీష్ వారికి బెంబేలెత్తింది. దానితో 1941లో దుగరాజపట్నం నుంచి తమ మకాం ఎత్తి వేసి, చెన్న పట్నానికి వెళ్లి పోయారు. వారి కృషికి ఆనవాలుగా ఈనాటికీ ఆర్మూగం దీవిలో లైట్ హౌస్ శిథిలాలు వున్నాయి.

చెన్నకుప్పం చెన్నైగా ఎదిగింది

ఆర్మూగం దీవి నుంచి చెన్నకుప్పానికి వలస వెళ్లారు బ్రిటీష్ దొరలు. అనాటికది కాళహస్తి జమీందారు అధీనంలో వున్న కుగ్రామం. జమీందారులు దామెర్ల వెంకటాద్రి నాయుడు బ్రిటీష్ ప్రతినిధి ఫ్రాన్సిస్ డేకు చెన్న కుప్పంలో ఓడ రేవు, ఒక కోట నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చాడు. ఎటువంటి పన్నులూ లేకుండా ఎగుమతి దిగుమతి కార్యకలాపాలు చేసుకోమని ఫర్మానా జారీ చేశాడు. 1640లో దానికి ఓడ రేవుకు శంకుస్థాపన చేశారు. కొద్ది కాలంలోనే ఆర్మూగం దీవి నుంచి తమ వ్యవహారాలన్నిటినీ అక్కడకు తరలించి వేశారు. ఆనాటి చెన్నకుప్పమే నేడు చెన్నైగా ఎదిగింది. కాళహస్తి జమీందారు ఎంతో దూరదృష్టితో, ఆ ప్రాంత అభివృద్ధికోసమని బ్రిటీష్ వారికి పన్నుల రాయితీ ఇచ్చాడు. అంటే ఇప్పటి ప్రభుత్వాలు పారిశ్రామికుల పట్ల అనుసరిస్తున్న పోకడకు 400 ఏళ్లనాడే శ్రీకారం చుట్టాడన్న మాట. ఆయన దూరదృష్టి చాలా గొప్పదని చరిత్ర రుజువు చేసింది.

నెల్లూరు జిల్లాలో రేవుల చరిత్ర సంక్షిప్తంగా ఇదీ.

బేరిశెట్ల వాణిజ్య కేంద్రం

బ్రిటీష్ వాళ్ల కళ్లలో ఆనాడే కృష్ణపట్నం పడి వుంటే, ఈపాటికది మద్రాసు కంటే మిన్నగా ఎదిగి వుండేది. దురదృష్టవశాత్తు వారికి సమాచార లోపం వల్ల చాలా కాలం దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత కొంత కాలానికి బేరిశెట్లు అనే వ్యాపార కులస్తులు ఇక్కడ నుంచి దూర దేశాలకు ఎగుమతి, దిగుమతులు ప్రారంభించారు. ఇప్పటికీ ఆ బేరిశెట్ల ఆనవాళ్లు కృష్ణపట్నం గ్రామంలో, ఆత్మకూరు తాలూకా కుల్లూరు గ్రామంలో కన్పడతాయి. వారికి సంబంధించిన ఇళ్లకు పది పన్నెండు అడుగుల ఎత్తున ప్రహరీ గోడ వుండేది. ఆ రోజులలో ఆయా ప్రాంతాలలో వారు సంపన్నులు కాబట్టి, దొంగల బారి నుంచి రక్షణ కోసం ఇంత ఎత్తున ప్రహరీలు నిర్మించుకునేవారు. అయితే ఎందువల్లనో ఈ ఓడ రేవు బ్రిటీష్ వారిని ఆకర్షించలేదు.

బకింగ్‌హామ్ కెనాల్ త్రవ్వకం తర్వాత కృష్ణపట్నం ఓడ రేవుకు మంచి ప్రాధాన్యత వచ్చింది. ఇక్కడ నుంచి మద్రాసుకు బియ్యం, కట్టెలు, కూరగాయలు వంటివాటిని పడవలలో చెన్నపట్టణానికి తరలించేవారు. తీర గ్రామాలన్నిటి నుంచి చవక కర్రలను బకింగ్‌హామ్ కాలువ ద్వారానే మద్రాసుకు పంపేవారు. ఆ కార్యక్రమం 1960, 70 దశకాలలో కూడా నడిచింది. బకింగ్‌హామ్ కాలువ పూడిపోయిన తర్వాత, ఇది చేపల రేవుగా రూపాంతరం చెందింది. సముద్రంలో రొయ్యల వేట జోరుగా నడిచే సమయంలో ఇక్కడ కొన్ని వందల మరబోట్లు లంగరు వేసేవి. సముద్రంలో వేట పూర్తి అయిన తర్వాత, పడవలన్నిటినీ కండ్లేరులోకి తెచ్చి నిలిపేవారు. దానివల్ల అవి సముద్రం ఆటుపోట్లకు, తుఫాన్లకు దెబ్బతినకుండా కాపాడుకొనే వీలుండడం వల్లనే ఇది మంచి చేపల రేవుగా ప్రసిద్ధి చెందింది.

నెల్లూరుముచ్చట్లు

3వ పేజీ కొరవ

వాసరావు శ్రీ మద్రామాయణ కిష్కింధ కాండ పారాయణం చేస్తారని ఆలయ ఛైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి చెప్పారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

భర్త పెట్టే హింస భరించలేక జీవితం మీద విరక్తి చెందిన వివాహిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం నెల్లూరునగరంలో సంచలనం సృష్టించింది. వేదాయపాళెం తల్పగిరి కాలనీకి చెందిన శ్రీలతకు ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు కూడా వున్నారు. భర్త పెట్టే బాధ భరించలేక ఆత్మహత్య చేసుకొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

మధుమేహ ప్రజల నిరంతర సేవలో
మీ అనిల్ డయాబెటిస్ సెంటర్

18 సంవత్సరాలుగా మా అభివృద్ధికి కారకులైన
ప్రజలకు, మిత్రులకు, ఆత్మీయులకు ఇవే మా నమస్సుమాంజలి!

డా॥ అనిల్‌కుమార్‌రెడ్డి. ఐ
డా॥ రజిత.సి

సంప్రదించు వేళలు :
ఉ॥ గం॥ 8-00 నుండి మ॥ 1-00 గం॥ వరకు
సా॥ 6-00 నుంచి రా॥ 8-00 గం॥ల వరకు

ఆధునిక వైద్యపరికరాలతో అందరికి అందుబాటులో
సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్
అనిల్ డయాబెటిస్ సెంటర్
పొగతోట, నెల్లూరు. ఫోన్ : 0861-2326161, 2339966

చంద్రబాబు నగర్‌లో బాలికపై అత్యాచారం

నెల్లూరు చంద్రబాబునగర్‌లో ఏడేళ్ల బాలికపై అదే ప్రాంతానికి చెందిన వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికను పెద్దాసుపత్రిలో చేర్చి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణపట్నం

4వ పేజీ కొరవ

తుఫాన్ల వంటి విపత్తులు వచ్చినప్పుడు ప్రమాదమూ ఎక్కువ; కానీ ఇక్కడ జెట్టీలను కండ్లేరు నదిలో నిర్మిస్తుండడం వల్ల, సాధారణ ఖర్చులో పదవ వంతు కూడా కాదు. సముద్రపు ఆటు పోట్లకు దూరంగా వున్నది కాబట్టి, తుఫాన్లు వచ్చిన ఇబ్బంది లేదు. ఇంత సహజ సిద్ధమైన ఓడ రేవు దేశంలో మరొకటి లేదని ప్రతీతి.

ఏర్పాట్లు పూర్తి

7వ పేజీ కొరవ

అందుబాటులో పెట్టనున్నారు. ఆరోగ్య శ్రీ పథకం క్రింద ప్రభుత్వం మంజూరు చేసే మొత్తంలో 60శాతం నిధులు ఆస్పత్రి అభివృద్ధి పథకంలోనికి తీసుకొని మిగిలిన 40శాతం శస్త్ర చికిత్స చేసిన వైద్యుల బృందానికిస్తారు. గుండె, మెదడు శస్త్ర చికిత్సలు మినహా మిగతా అన్నీ వైద్య చికిత్సలు పెద్దాస్పత్రిలో చేస్తారు. ఆరోగ్యశ్రీ కౌంటర్, స్పెషల్ గదుల ఏర్పాటుకు కలెక్టర్ రామ్‌గోపాల్ లక్షా 60వేల రూపాయలు మంజూరు చేశారు. ఆన్‌లైన్ సిస్టమ్ ఆస్పత్రిలో అందుబాటులో పెట్టడం వల్ల వెనువెంటనే మంజూరీలు జరుగుతాయని పెద్దాస్పత్రి వర్గాలు చెప్పాయి. పెద్దాస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేసే వైద్య బృందాన్ని ఇంకా ఎంపిక చేయలేదు. పెద్దాస్పత్రిలో మంచి ఆపరేషన్ థియేటర్, ఇతర సౌకర్యాలున్నాయి. సిబ్బంది సహకరిస్తే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వల్ల పెద్దాస్పత్రికి పూర్వ వైభవం వస్తుంది.

నెం.1 స్టేషన్

7వ పేజీ కొరవ

ఇలా తప్పించుక పోవడం నెల్లూరు పోలీసులందరికీ అవమానం. రెండేళ్ల క్రితం నెల్లూరు పొదలకూరు రోడ్డులో జరిగిన హత్యకేసులో నిందితుడ్ని వన్‌టౌన్ పోలీసులు ఇదే తరహాలో వదిలేశారు. మొత్తానికి ఇలా వదిలేసిన ఇద్దరు హంతకులు కడప జిల్లావాసులు. సోనియాగాంధీ పర్యటన హడావుడి తగ్గాక వన్‌టౌన్ పోలీసులపై ఎస్పీ మల్లారెడ్డి ప్రత్యేక దృష్టి సారించకపోతే ఇంకెన్ని ఘోరాలకు వీరు కారకులవుతారో?

మద్యం షాపుల లైసెన్సుల పేరిట దండకాలు

ఎక్సైజ్ శాఖలో వుద్యోగమంటే పూర్వ జన్మసుకృతమనాలి. జీతానికి రెండుమూడింతలు నెలనెలా సంపాదన. తాగినంత మందు వుచితంగా లభిస్తుంది. కొత్తగా మద్యం షాపుల టెండర్లు జిల్లాలో జరిగిన విషయం తెలిసిందే. వీటి లైసెన్సు జారీకి నిలబెట్టి మూడు నుంచి 10వేలు వసూలు చేస్తున్నారట. ఇదేమంటే ఆఫీసు మామూలంటున్నారు. మొత్తం మీద జిల్లాలోని 346 మద్యం షాపుల నుంచి 15లక్షల రూపాయల వరకు వసూలు చేసుకొన్నారు. ఇది చాలదని నెలమామూళ్లు పెంచమని ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. కోట్ల రూపాయలు పెట్టింది షాపులు పాడుకొన్నా ఈ మామూళ్లు ఏమిటని మద్యం షాపుల యజమానులు లబోదిబో అంటున్నారు. అడిగినంత ఇవ్వకుంటే బెల్ట్ షాపుల వద్ద ఎక్సైజ్ గందరగోళం సృష్టిస్తారోనన్న భయం వీరిని వెన్నాడుతుంది.

భూ కుంభకోణం

6వ పేజీ కొరవ

3.43 ఎకరాల గుంట పోరంబోకును కూడా అధికారులను ప్రలోభపెట్టి పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించి అమ్మినట్లు తెలిసింది. ఈ వ్యవహారాలన్నింటినీ బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆయనేం చేస్తారో చూడాలి మరి?

మునిసిపాలిటీ అయినా జీతం పెరగలేదు

వెంకటగిరి మునిసిపాలిటి అయినా ఇక్కడ పాతికేళ్లుగా స్వీవర్లుగా పనిచేస్తున్న పదిమంది జీతాలు పెరుగలేదు. వెంకటగిరి పంచాయితీగా వున్నప్పుడు స్వీపర్లకు నెలకు 1500 రూపాయలు జీతంగా చెల్లించేవారు. మునిసిపాలిటి అయిన తర్వాత డైలీ వేజస్ కింద తీసుకున్న స్వీపర్లకు 2500 జీతంగా వస్తుంది. కానీ సీనియర్లు అయిన తమకు అన్యాయం జరుగుతుందని, పర్మినెంటు కూడా చేయలేదని పాత స్వీపర్లు వాపోతున్నారు. తాము పంచాయితీలో చేరినప్పుడు 250 రూపాయలు జీతంగా ఇచ్చేవారిని తమ సేవలను గుర్తించి పర్మినెంట్ చేసి జీతాలు పెంచమంటున్నారు. వీరి కోర్కె న్యాయమైందనే చెప్పొచ్చు.

లంచావతారం

6వ పేజీ కొరవ

మోపూరు పంచాయితీల సర్పంచ్ పదవులకు జరిగిన ఎన్నికలు ప్రతిష్టాకరంగా జరిగాయి. విచిత్రంగా ఈ రెండు గ్రామాల సర్పంచులుగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసిన అభ్యర్థులు గెలుపొందారు. వెల్లంపల్లిలో సర్పంచ్‌గా బి.నరసింహులు 180 ఓట్లు, మోపూరులో పాపిరెడ్డి 213 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో, మండల ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ వచ్చింది. ఇప్పుడు జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. వెంకటగిరి రాజ కుటుంబీకులు ఈ పంచాయితీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పట్టించుకొనే వారు లేరు.

మస్టర్ మాయాజాలం

6వ పేజీ కొరవ

దర్శులు ఆ పనుల వంక కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల పనిభారం వల్లే తాము ఉపాధి హామీ పనులను పర్యవేక్షించలేక పోతున్నామని గ్రామ కార్యదర్శులు సాకు చెబుతున్నారు. దీంతో క్షేత్ర సహాయకుల ఇష్టారాజ్యంగా ఉపాధి హామీ నడుస్తున్నది. పనుల ఎంపికపై గ్రామంలో దండోరా వేయించి ప్రజాభిప్రాయం మేరకు చేయాల్సివున్నా అలాంటి నిబంధన మచ్చుకైనా పాటించేవారు కానరావడం లేదు.

బిసి ఎవరో

6వ పేజీ కొరవ

టిక్కెట్ రేసులో వంకి పెంచలయ్య ఆత్మకూరు మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఆదిశేషయ్య, చెంచలబాబు యాదవ్‌కి వున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అంగబలం, అర్థబలం వుంటే తప్ప ఈ రోజుల్లో ఎన్నికల్లో పోటీకి నిలబడడం అందరికీ సాధ్యం కాదన్నది తెల్సిన సత్యమే.

ఇబ్బంది తప్పదు

16వ పేజీ కొరవ

వుల ధరలూ చుక్కలు చూస్తున్నాయి. ఈ ప్రభావం ఎన్నికలలో ఎంత మేర వుంటుందో చెప్పనవసరం లేదు.

ఇది కాక చిరంజీవి సమస్య వుండనే వుంది. వలసలు తెలుగుదేశం నుంచి ఎక్కువగా వున్నాయి కాబట్టి, చిరంజీవి ప్రభావం వల్ల ఆ పార్టీ మాత్రమే నష్టపోతుందనే భ్రమలో వున్నారు కాంగ్రెస్ వాదులు. ఎన్నికలలో నేతల వలసల కంటే ఎక్కువ ప్రమాదం ఓట్ల వలస వల్లనే అనే నిజాన్ని మర్చిపోయినట్లు నటిస్తున్నారు. ఎంత కాదనుకున్నా తెలుగుదేశంతో సమానంగా చిరంజీవి ప్రమాదం కాంగ్రెస్‌కూ వుండి తీరుతుంది. గత ఎన్నికలలో కాపు కులస్తులు గంప గుత్తగా కాంగ్రెస్‌కు తరలి వచ్చారని అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ ఓట్లు మాత్రమే వెళ్లినా, కోస్తా జిల్లాలలో కాంగ్రెస్ తీవ్రంగా నష్టపోతుంది. ఉభయ గోదావరి జిల్లాలలో పూర్తిగా; శ్రీకాకుళం, విజయవాడ, కృష్ణ, గుంటూరు, నెల్లూరు తదితర జిల్లాలలో పట్టణ ప్రాంతాలు ఈ కోణంలో కాంగ్రెస్‌కు దెబ్బ తీస్తాయన్నది అంచనా.

నియోజక వర్గాల పునర్విభజన వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. నూటికి డెబ్బై మంది ఎమ్మెల్యేలు కొత్తగా నియోజక వర్గాలను వెతుక్కోవాల్సి రావడమూ; లేక కొత్తగా వచ్చి చేరిన మండలాలతో సంబంధాలు ఏర్పర్చుకోవాల్సి రావడమూ జరుగుతున్నది. ఒక ప్రవాహం వలె అనుకూలత వుంటే ఇది పెద్ద సమస్య కాదు. కానీ ఓటమికి, గెలుపుకు మధ్య వ్యత్యాసం పలచనైపోయినప్పుడు కొత్తగా వెతుకులాడడం ఎంత కష్టమో చెప్పనవసరం లేదు.

ఇన్ని కారణాల వల్ల కాంగ్రెస్ వాదులెవరూ ఎన్నికలకు సిద్ధపడడం లేదు. అందువల్లనే 22తేది ఏమి జరుగుతుందో అన్న భయంతో అల్లాడి పోతున్నారు. వీరిలో మనోధైర్యం నింపడం ముఖ్యమంత్రికి కూడా వీలు కావడం లేదు.

ఈ సమస్యకు ఒక పరిష్కారం, ఓటర్లను ఆకర్షించడానికి డబ్బు క్రుమ్మరించడం. సెప్టెంబర్ లోపల కోటి మంది ఓటర్లకు నేరుగా ప్రయోజనం కల్గించే పథకాల కోసం అన్వేషిస్తున్నారు ముఖ్యమంత్రి. తలా ఐదు వేల రూపాయల విలువ చేసే వస్తువులు, నగదు పంచిపెట్టాలన్నది ఆయన ఆలోచన.

పార్టీ ఫిరాయింపుల కాలం



నెల్లూరులో చిరంజీవి అభిమానుల సమావేశం.

రాష్ట్రంలో సినీనటుడు చిరంజీవి కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు గత ఆరు నెలల నుంచి ఊహాగానాలు వస్తూనే వున్నాయి. చిరంజీవి పార్టీ స్థాపించనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు నేతలు రాజీనామాలు చేసి బయటకు వస్తున్నారు. ఇప్పటికి టిడిపి నుంచి సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్, భూమా నాగిరెడ్డి, సి.రామచంద్రయ్యలతోపాటు మరికొందరు రాజీనామాలు చేయడం జరిగింది. ఇదే మార్గంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అసమ్మతి నాయకులు కూడా ఆయా పార్టీలకు రాజీనామాలు సమర్పించే అవకాశం వున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాజీనామాలు చేసిన నాయకులందరూ చిరంజీవి స్థాపించబోయే రాజకీయపార్టీలో చేరనున్నట్లు ప్రచారం సాగుతున్నది.

ఈ క్రమంలో నెల్లూరు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పక్షాలు, చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు వెల్లడించిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం; చదవండి.

చిరంజీవి పార్టీలో సామాజిక న్యాయం!

చిరంజీవి స్థాపించే రాజకీయ పార్టీతో అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం అందే అవకాశం వుంది. అన్ని వర్గాల ప్రజలకు చిరంజీవి ఏర్పాటు చేసే పార్టీలో సమాన న్యాయం జరుగుతుంది. చిరంజీవి పార్టీపట్ల ప్రజలతోపాటు మేధావులు ఆసక్తి కనబరుస్తున్నారు. చిరంజీవి పార్టీని ప్రజలు ఆదరిస్తారన్న నమ్మకం కూడా వుంది.



పి.సునీల్‌కుమార్,
జిల్లా చిరంజీవి అభిమాన సంఘం.

కాంగ్రెస్ నుంచి ఎవరూ వెళ్లరు



రాష్ట్రంలో నూతన రాజకీయాల పరిణామాలు చోటు చేసుకుంటున్న క్రమంలో తెలుగుదేశం పార్టీలో మాదిరిగా కాంగ్రెస్ నుంచి వలసలు వెళ్లేవారు వుండరు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయి. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరుగుతుంది. చిరంజీవి పార్టీ రాకతో కాంగ్రెస్‌కు ఎటువంటి నష్టం వుండదు.

ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, *జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్.*

వలసలు సహజమే!

రాష్ట్రంలో నూతన రాజకీయ పరిణామాలు చోటు చేసుకొంటున్న క్రమంలో రాజకీయ పార్టీల నుంది వలసలు వెళ్లడం సహజం. కొందరు వ్యక్తులు పార్టీని వీడి వెళ్లినంత మాత్రాన



ఆయా పార్టీలు మనుగడ కోల్పోవు. కొత్త పార్టీ ఏర్పాటయ్యే క్రమంలో టికెట్లను ఆశించి వెళ్లేవారు అన్ని రాజకీయ పార్టీలలో వుంటారు.

ఎం.శ్రీధర్‌కృష్ణారెడ్డి,
తెలుగుదేశం పార్టీ నేత.

దొంగతనాలతో జనం గడగడ!

జిల్లాలో ఎక్కడ చూసినా దొంగతనాలు, దోపిడీలు పెచ్చుమీరాయి. చిన్న చిన్న దొంగతనాల నుంచి భారీ స్థాయిలో నగలు, నగదును పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ఇళ్లలో జొరబడి దోచుకొని వెళ్తున్నారు దొంగలు. నిన్నటివరకు గొలుసు దొంగతనాలు ప్రజలను హడలెత్తించాయి. ముఖ్యంగా మహిళల మెడల్లో నుంచి నడిరోడ్డుపై, ప్రధానకూడళ్లు, జనసామర్థ్యం వుండే చోట పట్టపగలు నగలను అపహరించుకొని వెళ్లడంతో వీధుల్లో నడవాలంటేనే మహిళలు భయపడే రోజులు. నెల్లూరు నగరంలో గొలుసు దొంగతనాలకు అంతే లేదు. ఎవ్వటికప్పుడు పోలీసులు గొలుసు దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నా వరుస చోరీలు జరుగుతూనే వున్నాయి. దొంగలు విచ్చలవిడిగా దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతూనే వున్నారు. దొంగతనాలు, దోపిడీలను అరికట్టడంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పడుతూనే వుంది. గొలుసు దొంగలతో భయపడుతున్న ప్రజలకు ఇటీవల భారీ ఎత్తున జరిగిన వరుస దొంగతనాలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కావలిలో తెలుగుదేశం పార్టీ నేత కేతిరెడ్డి రామకోటారెడ్డి ఇంట్లో జొరబడి పెద్దఎత్తున నగలు, డబ్బును దొంగిలించుకొని వెళ్లడం సంచలనం రేపింది. ఈ దోపిడీకి పాల్పడిన ముఠా 24 గంటలు గడవకముందే నెల్లూరు నవాబుపేటలో నివాసం వుంటున్న లియ్యం వ్యాపారి మునగాల రామలింగయ్య ఇంట్లో ప్రవేశించి పది లక్షల రూపాయలు విలువ చేసే నగలు, నగదును అపహరించుకొని వెళ్లడం పోలీసుల చేతకానితనాన్ని తెలియజెప్పేలా వుంది. ఒకేరోజు కావలి, నెల్లూరులలో దోపిడీకి పాల్పడిన వారు ఒకే ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు 101 ఇళ్లలో దోపిడీ జరుగగా వీటిలో పట్టపగలు జరిగినవి 15 కేసులకు పైగా వుండటం గమనార్హం. 272 చోరీలు నమోదైతే వీటిలో అధికశాతం గొలుసు దొంగతనాలే వున్నాయి. పోలీస్ ఉన్నతాధికారులు త్వరలో దొంగలను పట్టుకొంటాం, ప్రజలు జాగ్రత్తగా వుండాలి, బయట ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇస్తే ఆ ఇళ్లపై నిఘా వుంచి దొంగతనాలు జరగకుండా చూస్తామని చెత్త ప్రకటనలు చేయడం తప్ప నిజంగా దోపిడీలు, దొంగతనాలకు పాల్పడేవారి ఆట కట్టించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నది జనం సణుగుడు. ఆ విషయాన్నే దిగువనిస్తున్నాం. చదవండి.



చిన్న దొంగలే పోలీసులకు దొరుకుతారు.

భయమేస్తుంది!

రోజూ ఎక్కడోచోట, ఎవరో ఒకరి ఇంట్లో దొంగలు పడి దోచుకున్న సంఘటనలు పత్రికల్లో చూస్తూ వున్నాం. ఈ సంవత్సరం ఆరంభం నుండి దోపిడీలు, దొంగతనాలు, మాయమాటలతో మోసగించే వారి సంఖ్య ఎక్కువయ్యింది. పథకం ప్రకారం దోపిడీ ముఠా పెద్ద ఎత్తున దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఇటీవల జరిగిన దొంగతనాలను చూస్తే తేటతెల్లం అవుతున్నది. పోలీసులు ఎంత పకడ్బందీగా వ్యవహరిస్తున్నా అంతకంటే తెలివిగా దొంగలు తమ కార్యకలాపాలు ముమ్మరం చేసి నిలువునా దోపిడీ చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు అనుమానితులపై నిఘా వుంచడంతోపాటు అర్ధరాత్రి నుంది తెల్లవారుజామున వరకు ఓటోరింగ్ పెంచాల్సి వుంది.



టి.రవిచంద్ర, *నెల్లూరు.*

దొంగతనాలు అరికట్టాలి!



దోపిడీలు, దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఏ రోజు ఎక్కడ, ఎవరింట్లో దోపిడీ జరుగుతుందోనన్న భయంతో కంటి మీద కునుకు లేకుండా పోతున్నది. వరుస చోరీలు జరుగుతున్నా దొంగల ముఠాను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారు. నిన్నటివరకు గొలుసు దొంగతనాలు ఎక్కువగా వుండగా, నేడు భారీస్థాయిలో దోపిడీలు చోటు చేసుకొంటున్నాయి. కావలిలో కేతిరెడ్డి రామకోటారెడ్డి ఇంట్లో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడి, 24 గంటలు కాకముందే నెల్లూరు నవాబుపేటలో లియ్యం వ్యాపారి రామలింగయ్య ఇంట్లోను అదే తరహాలో దోపిడీకి పాల్పడటం చూస్తుంటే ఎంతగా దొంగలు స్వైర విహారం చేస్తున్నారో అర్థమవుతుంది. దొంగతనాలు, దోపిడీలు జరిగిన తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామని సరిపెట్టుకొంటున్నారు.

శివారెడ్డి, *నెల్లూరు.*

గస్తీ ఏది?

నెల్లూరు నగరంతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువయ్యాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా దొంగలు ఇళ్లలో దూరి మొత్తం దోచుకొంటున్నారు. ఇటీవల కాలంలో దొంగతనాల జోరు మరింత ఎక్కువైందనే చెప్పాలి. మహిళల మెడల్లో గొలుసులు లాక్కొని వెళ్లేవారితో నిన్నటివరకు హడలిపోయారు మహిళలు. గత రెండు మూడు రోజులుగా కావలి, నెల్లూరు తదితర ప్రాంతాలలో ధనవంతుల ఇళ్లలో చొరబడి భారీగా దొంగతనం చేయడం చూస్తుంటే రాత్రిళ్ల కంటి మీద కునుకు రావడం లేదు. పోలీసు అధికారులు ఈ విషయంపై తగిన రక్షణ చర్యలు చేపట్టడంతోపాటుగా గస్తీ ముమ్మరం చేయాలి.



వి.శివకుమార్‌రెడ్డి, *నెల్లూరు.*

ఇబ్బంది తప్పదు

మొదటి పేజీ తరువ

మంత్రి ఎమ్మెల్యేలకు ధైర్యం చెప్తున్నాడు.

ఇప్పుడు పార్లమెంటు రద్దు అయినా, నవంబర్ వరకు ఎన్నికలు రావు. నియోజకవర్గాల పునర్విభజన ప్రకారం ఓటర్ల జాబితాలు తయారు చేసే పని ఆగస్టు వరకు నడుస్తుంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు తూర్పు తీరమంతా వర్షాకాలం. తుఫాన్ల సీజన్. అప్పుడు ఎన్నికలు పెట్టలేరు. నవంబర్ లేదా డిసెంబర్‌లో కానీ ఎన్నికల తేదీలు వెలువడవు. అప్పటికి మన శాసన సభకు ఐదు నెలల గడువు మాత్రమే వుంటుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం, పార్లమెంటు ఎన్నికలు జరిపేటప్పుడు, ఆరు నెలల లోపల గడువున్న శాసనసభలకూ కలిపి ఎన్నికలు జరిపించే అధికారం ఎన్నికల కమీషన్‌కు వుంటుంది. అందువల్ల ముఖ్యమంత్రికి ఇష్టం వున్నా లేకపోయినా, రేపు 22తేది పార్లమెంటులో మన్మోహన్ సింగ్ విశ్వాస పరీక్షలో వైఫల్యం చెందితే, శాసన సభకూ ఎన్నికలు వచ్చే అవకాశాలు దండిగా వున్నాయి. అదే ఎమ్మెల్యేల గుండెలలో గుబులుకు కారణం.

నాలుగేళ్ల పాటు వైఎస్ మీద ప్రేమతో, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా కొనసాగిన వరుణ దేవుడు ఇప్పుడు గోడ మీద పిల్లిలాగా నిలబడి వున్నాడు. వాన కురిపించడం లేదు, అట్లని వానలిక రావన్న నిరాశ కల్గించడం లేదు. రాష్ట్రంలో సగం మంది రాజకీయవాదుల మానసిక స్థితి వరుణ దేవుడి పోలికలోనే వుంది. వున్న పార్టీలో వుండడమా, చిరంజీవి ఆశ్రయం పొందడమా అన్న మీమాంశలో వున్నారు అందరూ. మరొక వారం రోజులు వానలు పడకపోతే, కరువు తప్పదు. సెప్టెంబర్, అక్టోబర్‌లలో కురిసే వానలు తుఫాన్లను తెస్తాయే తప్ప నదులను నింపవు. కృష్ణా నది జలాశయాలన్నీ నీళ్లు లేక బావురు మంటున్నాయి. ఒకవేళ ఎగువ ప్రాంతాలలో కొద్దిపాటి వానలు పడినా, మహారాష్ట్ర, కర్నాటకలను దాటుకుని మన వరకు వచ్చే పరిస్థితి లేదు. ఆల్మట్టిలోనే బిగ పట్టేస్తారు. నీళ్లు లేక కరెంటు కొరత తీవ్రమై పోయింది. పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా రాష్ట్రమంతా కరెంటు కోత నరకం చూపిస్తున్నది. గంటలకు గంటలు చీకటిలో మ్రగ్గుతున్నారు జనం. కరెంటు లేనప్పుడు జనం మనసులెంత చీకాకుగా వుంటాయో చెప్పనవసరం లేదు. వానలు పడ్డాయి కాబట్టి, ఇంత కాలం అది తన ఘనతగా చెప్పుకుని దర్జాగా బ్రతికి పోయాడు ముఖ్యమంత్రి. చంద్రబాబు హయాంలో వున్న ఈ సమస్యను అధిగమించడానికి వీసమెత్తు ప్రయత్నం చేయలేదు. ఈ నాలుగేళ్లలో అదనంగా వచ్చిన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కేవలం 450 మెగావాట్లు. విద్యుత్ ఉత్పత్తి మీద శ్రద్ధ పెట్టకుండా విలువైన సమయాన్ని వృధా చేసింది ప్రభుత్వం.

మరొకప్రక్క ధరలు పెరుగుదల జనంలో ప్రభుత్వం పట్ల కోపం పెంచుతున్నాయి. సామాన్య మానవుడు ప్రతీక లేని స్థాయికి చేరుకొంటున్నాయి ధరలు. ఏదీ కొనేట్లు లేదు. జీతాల మీద ఆధారపడే వారు, దిన కూలీ మీద బ్రతికే వారు ఇక్కట్లపాలౌతున్నారు. జీవితం దుర్భరంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. గత ఫిబ్రవరిలో ఒక్క ఉల్లి ధర పెరుగుదల వాతపెట్టి ప్రభుత్వానికి మరణ శాసనం లిఖించింది. ఇప్పుడు అన్ని నిత్యావసర వస్తు

తరువ 14 పేజీలో





Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.